


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి :04 సంచిక : 351 ఆంధ్ర ప్రదేశ్ సంపాదకులు బి .అనిల్ కుమార్ గురువారం జులై 17 2025



## జమ్మూకశ్మీర్ కు పూర్తి రాష్ట్ర హోదాను

# పునరుద్ధరించాలి

### - జమ్మూకశ్మీర్ అంశంపై మోదీకి రాహుల్ గాంధీ, ఖర్గే లేఖ

ప్రధాని మోదీకి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. ఈ నెల 21న ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో జమ్మూకశ్మీర్ కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కోరారు. లఢఖ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 6వ షెడ్యూల్ కింద చేర్చాలని డిమాండ్ చేశారు. జమ్మూకశ్మీర్ కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని గతంలో మీరు హామీ ఇచ్చారని రాహుల్, ఖర్గే గుర్తు చేశారు. గత ఐదేళ్లుగా జమ్మూకశ్మీర్ ప్రజలు పూర్తి రాష్ట్ర హోదా కోసం డిమాండ్ చేస్తున్నారని అన్నారు. వారి అభ్యర్థన న్యాయసమ్మతమైనదని చెప్పారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్ర హోదా ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని... జమ్మూకశ్మీర్ విషయంలో ఆలస్యం చేయడంలో అంతర్యమేమిటని ప్రశ్నించాయి.

## 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'కు

# మంత్రివర్గం ఆమోదం

-శుభాంశు శుక్లాను అభినందిస్తూ తీర్మానం

-మంత్రివర్గ సమావేశ వివరాలను వెల్లడించిన అశ్వినీ వైష్ణవ్

2



# వచ్చే నెలలో ప్రధాని మోదీ చైనా టూర్!

-షాంఘై కో ఆపరేషన్ సదస్సులో పాల్గొంటారన్న అధికారులు

-చైనా ప్రెసిడెంట్ జిన్ పింగ్ తో భేటీ కానున్న మోదీ

-సరిహద్దుల్లో ఘర్షణ తర్వాత తొలిసారి చైనా పర్యటన!



2

## సీఎంల సమావేశం సుహృద్భావ వాతావరణంలో జరిగింది

### : ఏపీ మంత్రి నిమ్మల



ఢిల్లీ వేదికగా కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో జరిగిన తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య దీర్ఘకాలంగా నెలకొన్న జల వివాదాలపై చర్చలు సానుకూల వాతావరణంలో జరిగాయని ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ సమావేశం అనంతరం రామానాయుడు మీడియాతో మాట్లాడారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి పాల్గొన్న ఈ భేటీని ఇరు రాష్ట్రాల సంబంధాల్లో ఒక కీలక ఘట్టంగా అభివర్ణించారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు కొనసాగాయని తెలిపారు. కృష్ణా నది నిర్వహణ బోర్డు అమరావతిలో, గోదావరి నది నిర్వహణ బోర్డు హైదరాబాద్‌లోనే కొనసాగాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు సమర్పించిన ప్రతిపాదనల్లోని సాంకేతిక అంశాలపై కూలంకషంగా చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జల సమస్యల పరిష్కారానికి ఒక శుభ పరిణామంగా భావిస్తున్నామని అన్నారు. ఇరు రాష్ట్రాల రైతులకు, ప్రజలకు లబ్ధి చేకూర్చే ఒప్పందానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు వివరించారు.ఇక, బనకచర్ల ప్రాజెక్టుపై సోమవారం లోపు ఒక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు

# టెలీమెట్రీలకు ఆంధ్రప్రదేశ్ అంగీకరించింది:

### -తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

అన్ని రిజర్వాయర్లు, కాలువల వద్ద టెలీమెట్రీలను ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, యుద్ధ ప్రాతిపదికన టెలీమెట్రీలను ఏర్పాటు చేస్తామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలిపిందని ఆయన అన్నారు.కృష్ణా నదీ జలాల వినియోగం లెక్కలపై అనుమానాలు ఉన్నాయని ఆయన అన్నారు. టెలీమెట్రీలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరామని, కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే నిధులు కేటాయిస్తుందని ఆయన తెలిపారు. టెలీమెట్రీల ఏర్పాటుపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో టెలీమెట్రీలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు



# బనకచర్లను ఒప్పుకోం:

### -కోమటిరెడ్డి

-కేంద్ర జలశక్తి మంత్రితో తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశం

-బనకచర్ల అంశం ఒకటే అజెండాగా పెడితే చర్చకు రాలేమని -ఇప్పటికే స్పష్టం చేశామన్న కోమటిరెడ్డి

-కాళేశ్వరం కూలిపోతే ప్రపంచ వింత అవుతుందని ఎద్దేవా



కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం నేపథ్యంలో తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. ఏపీ ప్రతిపాదిస్తున్న బనకచర్లను ఒప్పుకునే పరిస్థితే లేదని అన్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్ట్ అంశం ఒక్కటే అజెండాగా పెడితే చర్చకు రాలేమని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి స్పష్టం చేశామని తెలిపారు. ఇప్పటికే తెలంగాణకు చెందిన కృష్ణా జలాలను చంద్రబాబు, జగన్ ఏపీకి తరలించుకుపోయారని కోమటిరెడ్డి అన్నారు. భవిష్యత్తులో గోదావరిపై నాసిక్ లో ప్రాజెక్టు కడిగే తెలంగాణ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు దేశంలోనే ఒక వింత అని... అది కూలిపోతే ప్రపంచంలో మరో వింతగా మారుతుందని ఎద్దేవా చేశారు. మేడిగడ్డ ప్రాజెట్లు మొత్తం కూలిపోతుందని ఇప్పటికే ఎన్డీఎస్ఏ రిపోర్టు కూడా ఇచ్చిందని తెలిపారు.

## ఏబీ వెంకటేశ్వరావుకు

# భారీ ఊరట...

### ఆయనపై అన్ని విచారణలను నిలిపివేసిన ఏపీ ప్రభుత్వం

-ఏబీపై ఎఫ్ఐఆర్, ఛార్జిషీట్ లను కొట్టివేసిన ఏపీ హైకోర్టు

-ఆయనపై నమోదు చేసిన కేసులకు చట్టబద్ధత లేకుండా పోయిన వైనం

-వెంటనే ఉత్తర్వులు జారీ చేసిన కూటమి సర్కారు

-హైకోర్టు తీర్పుపై సుప్రీంకు వెళ్లరాదని నిర్ణయం

ఆంధ్రప్రదేశ్ మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్, ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావుకు ఎట్టకేలకు భారీ ఊరట లభించింది. ఆయనపై కొనసాగిస్తున్న అన్ని విచారణలను అధికారికంగా నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆయనకు అనుకూలంగా తీర్పునిచ్చి, ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్, ఛార్జిషీట్‌లను కొట్టివేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడటం గమనార్హం.

2



మంగళవారం జారీ అయిన జీవో ఆర్‌టీ నెం. 1334 ద్వారా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఈ విషయాన్ని ధృవీకరించారు. హైకోర్టు తీర్పుతో, వెంకటేశ్వరరావుపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ)లోని సెక్షన్లు 120-బి (నేరపూరిత కుట్ర), 420 (మోసం), 409 (నేరపూరిత విశ్వాస భంగం) తో పాటు, అవినీతి నిరోధక చట్టం కింద నమోదు చేసిన కేసులకు చట్టబద్ధత లేకుండా పోయిందని ప్రభుత్వం స్పష్టం చేసింది

## బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదన

# చర్చకు రాలేదు

కేంద్ర జలశక్తి శాఖ మంత్రి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమావేశం అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో బనకచర్ల అంశంపై చర్చ జరగలేదని ఆయన స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల



మధ్య కృష్ణా, గోదావరి జలాల విషయంలో నెలకొన్న సమస్యలపై చర్చించేందుకు అధికారులు, ఇంజినీర్లతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును నిర్మిస్తామనే ప్రతిపాదన ఈ సమావేశంలో రాలేదని ఆయన తేల్చి చెప్పారు. అలాంటి ప్రతిపాదనే రానప్పుడు దానిని ఆపాలనే చర్చ కూడా ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. ఇది అపెక్స్ కమిటీ సమావేశం కాదని కూడా ఆయన స్పష్టం చేశారు.గతంలో కేసీఆర్ తెలంగాణ హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేశారని రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే ఈ సమావేశం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కేంద్రం ఎవరి పక్షానా మాట్లాడలేదని, కేవలం సమన్వయకర్త పాత్ర మాత్రమే పోషించిందని ఆయన పేర్కొన్నారు.

## ప్రసన్నకుమార్ రెడ్డిపై

# చర్యలు తీసుకుంటున్నాం: అనిత

-ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న వ్యాఖ్యలను కోర్టులు కూడా తప్పుపట్టాయన్న అనిత

-జగన్ మానవత్వం ఉన్న వ్యక్తిలా వ్యవహరించడం లేదని మండిపాటు

-సొంత చెల్లెలు గురించే తప్పుడు ప్రచారం చేసిన చరిత్ర జగన్ దని విమర్శ



వైసీపీ అధినేత జగన్ మానవత్వం ఉన్న మనిషిలా వ్యవహరించడం లేదని ఏపీ హోంమంత్రి అనిత మండిపడ్డారు. జగన్ నుంచే ప్రసన్నకుమార్ రెడ్డి నేర్చుకున్నారని... మహిళా (ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి) నేతపై ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలను న్యాయస్థానాలు కూడా తప్పుపట్టాయని చెప్పారు. ప్రసన్నపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రసన్న తీరును జగన్ తప్ప ఎవరూ సమర్థించడం లేదని అనిత విమర్శించారు. రక్తం పంచుకుని పుట్టిన సొంత చెల్లెలు గురించే తప్పుడు ప్రచారం చేసిన చరిత్ర జగన్ దని మండిపడ్డారు. బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకున్నవారి కుటుంబాలను, రౌడీషీటర్లను జగన్ పరామర్శిస్తున్నారని చెప్పారు. జగన్ పర్యటనల్లో ఒకసారి తలకాయను, మరోసారి మామిడికాయలను తొక్కించారని అన్నారు. రప్పా రప్పా నరుకుతామని అనడం తప్పుకాదా? అని ప్రశ్నించారు

# జనం కోసంమే జనసేవాధళ్

## -ఈ నెల 16,17వ తేదీలలో జరుగు జనసేవాధళ్ శిక్షణా శిబిరం
## -సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ నాగ సుబ్బారెడ్డి

అక్షరవిజేత,బద్వేలు/నెల్లూరు బ్యూరో : బుధవారం బద్వేల్ నందు సిపిఐ జిల్లా మహాసభలు జరుగుతున్న సందర్భంగా నగరంలోని రాధాకృష్ణ కళ్యాణ మండపం లో 16,17 వ తేదీలలో జరుగు జనసేవాధళ్ శిక్షణా శిబిరం ను రెండు రోజులపాటు ఏర్పాటు చేశారుఈ సందర్భం గా ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ నాగ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం జనసేవాధళ్ ను సుదీర్ఘ కాలంగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి గా పనిచేసిన అమరజీవి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు ఈ సంస్థ ప్రజా సేవ కోసం స్థాపించారు అని అప్పటి నుంచి అనేక దేశ ప్రజల సేవా లో ఉంది అని ప్రకృతి వైపరీత్యాలు తుఫాన్, భూకంపాలు స్తంభవించినపుడు జనసేవాధళ్ ముందుండి సేవలు అందిచింది అని అలాగే సీపీఐ జాతీయ, రాష్ట్ర,జిల్లా, శాఖ మహాసభల సందర్భంగా ప్రత్యేక ఆకర్షణ గా జనసేవాధళ్ కార్యకర్తలు నిలుస్తారు అని తెలియచేశారు దానికోసం ఈ నెల 16,17 వ తేదీలలో రెండు రోజులపాటు



జరిగే శిక్షణ శిబిరాన్ని లో పూర్తిస్థాయి తర్ఫీదు పొంది మరింత ప్రోత్సాహంగా సామాజిక రాజకీయ విభిన్న కోణాల నుండి జనం పై మతం కులం వర్ణం భాష పేరుతో జరిగే దాడి ఎదుర్కోవడానికి జనసేవాదళ్ కార్యకర్తలుగా సిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి వలరాజు, ఇన్స్ట్రక్టర్ మురళి సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, సిపిఐ నాయకులు పివి రమణ, ఇమ్మానియేల్ పడిగే వెంకటరమణ బొజ్జ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటన





అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో : మర్రిపాడు మండలకేంద్రం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి బుధవారం నాడు పర్యటించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా రూ. 6 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శంకర్ నేత్రాలయ వారి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో కలిసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రారంభించారు.తదుపరి మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ బస్సులను మంత్రి ఆనం, ఎమ్మెల్యే సురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు, ఉదయగిరి మెట్టప్రాంత గ్రామాల ప్రజలు భారీగా హాజరవడం జరిగింది. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల స్ఫూర్తి, జన్మనిచ్చిన స్వగ్రామంపై మమకారం.. గొప్ప సేవా భావంతో ఖరీదైన కంటి వైద్యాన్ని మెట్టప్రాంత ప్రజల చెంతకు తీసుకొచ్చిన ఎన్ ఆర్ ఐ కొర్రపాటి ప్రియా, సుధీర్ దంపతులను ప్రత్యేకంగా అభినందించారు.పది రోజులపాటు నిర్వహించనున్న ఈ వైద్య శిబిరాన్ని స్థానిక గ్రామాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని దృష్టిలోపాలను సరి చేసుకుని మంచి కంటి చూపును పొందాలని మంత్రి ఆనం కోరారు.తదుపరి మర్రిపాడు గ్రామంలో ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ కోసం 95 లక్షలతో జల్జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేసి..8 సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ





నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదర్శనీయుడు'సూరంపూడి'

## తాడేపల్లిగూడెం ఏరియా ప్రెస్ క్లబ్ ప్రెస్ క్లబ్ ఘన నివాళి

అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పాత్రికేయుడిగా, ఉపాధ్యాయుడిగా, నటుడిగా సూరంపూడి వెంకటరమణ అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని, ఆయన జీవితం సమాజానికి ఆదర్శనీయమని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. తాడేపల్లిగూడెం జర్నలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ ఏపీయుడబ్ల్యూజే అనుబంధం ఆధ్వర్యంలో కీర్తిశేషులు సూరంపూడి వెంకటరమణ సంస్మరణ సభను బుధవారం నిర్వహించారు . స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తమ్మిశెట్టి రంగా సురేష్ నిర్వహణలో జరిగిన సభకు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గొలిమే బుజ్జిబాబు అధ్యక్షత వహించారు. ఐజెయు జాతీయ కార్యదర్శి డి. సోమ సుందర్, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి మురళీకృష్ణ, జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు సుందరనీడి వెంకట లక్ష్మయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు బాసంశెట్టి బాల బాలాజీ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి గారపాటి ప్రసాద్, తాడేపల్లిగూడెం ఎలక్ట్రానిక్ మీడియా పూర్వాధ్యక్షులు పాలడుగు సతీష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి శీలి రాజు, ప్రెస్ క్లబ్ పూర్వాధ్యక్షులు చిట్యాల రాంబాబు, చిక్కాల రామకృష్ణ, అడపా మాణిక్యాలరావు, ప్రెస్ క్లబ్ పూర్వ కార్యదర్శి మైలవరపు రవికిరణ్, ఇంకా పలువురు జర్నలిస్టులు పాల్గొని సూరంపూడి వెంకటరమణ చిత్ర పటానికి నివాళులర్పించారు. ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఐ జే యు జాతీయ కార్యదర్శి డి. సోమసుందర్ మాట్లాడుతూ సుమారు నాలుగు దశాబ్దాల పాటు సూరంపూడి వెంకటరమణ ఈనాడు విలేఖరిగా విశేషమైన సేవలు అందించారని పేర్కొన్నారు. స్వతహాగా రంగస్థలం నటుడైన రమణ బుల్లితెర, వెండితెర మీద పలు పాత్రలు పోషించారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగాను ఆయన రాణించారన్నారు. ఇలా జర్నలిస్టుగా, టీచరుగా, కళాకారుడుగా రమణ మాస్టారు బహుముఖ పాత్రలు పోషించారని కొనియాడారు. కుమారుడు ఉద్యోగ రీత్యా విజయవాడలో ఉంటుండటంతో అక్కడ రమణ మాస్టారు ఈనెల 10వ తేదీ రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమైన విషాదాంతం అన్నారు. ఆయన మృత దేహానికి పోస్టుమార్టం, అంత్యక్రియలు నిర్వహించడంలోను రమణ కుటుంబానికి ఆ ప్రాంతానికి చెందిన యూనియన్ నాయకులు అందించిన సేవలు పట్ల ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రమణ మాస్టర్ ను ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవడమే ఆయనకు మనం అర్పించే నివాళులని సోమసుందర్ సూచించారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి మురళీకృష్ణ మాట్లాడుతూ సూరంపూడి వెంకటరమణ ప్రవేశించిన ప్రతి రంగంలోనూ అత్యంత ప్రతిభను ప్రదర్శించి అందరి మన్ననలు పొందిన మహానీయుడని కొనియాడారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శం, స్ఫూర్తిదాయకమన్నారు. రమణ మాస్టారు బాటలో ముందుకు సాగి మంచి జర్నలిస్టులుగా గుర్తింపు పొందడానికి ప్రయత్నిద్దామని మురళి సూచించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి గజపతి వరప్రసాద్ మాట్లాడుతూ రమణ మాస్టారు లోని గుణగణాలు, లక్షణాలను ఆదర్శంగా తీసుకుని సమాజంలో మంచి గుర్తింపు పొందాలని కోరారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు సుందరనీడి వెంకట లక్ష్మయ్య మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి సూరంపూడి వెంకటరమణ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ఇంకా ఈ సభలో సీనియర్ జర్నలిస్టులు తేతలి గంగాధర్ రెడ్డి, చిట్యాల రాంబాబు, ఏ.వీ.రామరాజు, చిక్కాల రామకృష్ణ, పాలడుగు సతీష్, కే.ఆశీర్వాదం, మైలవరపు రవి కిరణ్, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఓసూరి వీర్రాజు లు మాట్లాడుతూ సూరంపూడి వెంకటరమణ మరణం సమాజానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. ఆయనతో వారికి ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. రమణ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని ప్రకటించారు. రమణ మాస్టారు మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సభలో జర్నలిస్టులు చింతకాయల దొరబాబు, చిట్రోజు కృష్ణ, ఐతం ప్రసాద్, కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, కొత్తపల్లి గోపీచంద్, ఎస్.రాంబాబు, కమల్, చందు పాల్గొని రమణ మాస్టారు ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. రాజమండ్రి కి చెందిన సీనియర్ జర్నలిస్టు ఎం. శ్రీరామ్మూర్తి కుమార్తె తేజస్వి ఆకస్మిక మృతి పట్ల సభ సంతాపం వ్యక్తం చేసింది.

సంతాప సందేశాలు

**సీనియర్ జర్నలిస్టు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు, కళాకారుడు సూరంపూడి వెంకటరమణ మృతి పట్ల పలువురు సంతాప సందేశాలు వ్యక్తపరిచారు. సంస్మరణ సభకు హాజరు కాలేకపోయినప్పటికీ రమణ మాస్టారు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు ఉంగుటూరు ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు పి.వి.పెద్దిరాజు, బి.వి.ఆర్. కళా కేంద్రం వ్యవస్థాపకులు బుద్దాల వెంకట రామారావు, సిపిఎం నాయకులు చింతకాయల బాబురావు, పి.గోవిందు, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం నాయకులు గరికిపాటి బాపయ్య శర్మ సంతాపాలు వ్యక్తం చేశారు.**



# 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన'కు మంత్రివర్గం ఆమోదం

కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. 'పీఎం ధన్ ధాన్య కృషి యోజన' పథకానికి ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. 2025-26 నుంచి ఆరేళ్ల కాలానికి ఈ పథకం 100 జిల్లాలను కవర్ చేసేలా ప్రణాళిక రూపొందించారు.వ్యవసాయ రంగంలో ఉత్పాదకతను పెంచడం, పంటల్లో వైవిధ్యీకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, పంట కోత తర్వాత గ్రామస్థాయిల్లో దిగుబడులను నిల్వ చేయడానికి గోదాముల సదుపాయం, నీటి పారుదల సౌకర్యాలను మెరుగుపరచడం, రుణ లభ్యతను సులభతరం చేయడం వంటి లక్ష్యాలతో పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని రూపొందించారు. 11 శాఖల్లోని 36 పథకాలు, రాష్ట్రంలోని ఇతర పథకాలు, ప్రైవేటు రంగంతో స్థానిక భాగస్వామ్యం ద్వారా ఈ పథకాన్ని అమలు చేస్తారు.కేంద్ర మంత్రివర్గ సమావేశంలో మరికొన్ని నిర్ణయాలు కూడా తీసుకున్నారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ఎన్టీపీసీకి రూ. 20 వేల కోట్ల పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అంతరిక్ష కేంద్రంలో 18 రోజులు గడిపి విజయవంతంగా భూమికి తిరిగి వచ్చిన శుభాంశు శుక్లాను అభినందిస్తూ తీర్మానం చేశారు

# వచ్చే నెలలో ప్రధాని మోదీ చైనా టూర్!

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెలలో చైనాలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. చైనాలోని తియాంజిన్ వేదికగా షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సు (ఎస్ సీవో) జరగనుంది. ఈ సదస్సుకు ప్రధాని మోదీ హాజరుకానున్నారని అధికారవర్గాల సమాచారం. ఇందుకోసం ఆగస్టు లేదా సెప్టెంబర్ లో మోదీ చైనాకు వెళతారని తెలిపాయి. లడఖ్ సరిహద్దుల్లో చైనా - భారత సైనికుల మధ్య ఘర్షణ తర్వాత తొలిసారి ప్రధాని మోదీ చైనాలో పర్యటించనున్నారని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.తియాంజిన్ సిటీలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 1 తేదీ వరకు ఎస్ సీవో సమిట్ జరగనుంది. ఈ సమావేశంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత్ తరఫున ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ తదితరులు పాల్గొంటారు. ఈ సదస్సు సందర్భంగా జిన్ పింగ్ తో ప్రధాని మోదీ చర్చలు జరపనున్నట్లు సమాచారం. ఇందులో పలు ద్వైపాక్షిక అంశాలతో పాటు సరిహద్దు సమస్యలపైనా చర్చ జరగనుందని తెలుస్తోంది. తొలిసారిగా 2015లో ప్రధాని హోదాలో మోదీ తొలిసారి బీజింగ్ లో పర్యటించారు. ఆ తర్వాత కాలంలో ఇప్పటి వరకు మోదీ మొత్తం ఐదుసార్లు చైనాకు వెళ్లారు. 2020లో గల్వాన్ లోయలో ఇరుదేశాల సైనికుల మధ్య ఘర్షణ నెలకొంది. ఇరువైపులా సైనికులు చనిపోయారు. దీంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. అప్పటి నుంచి ప్రధాని మోదీ చైనాలో పర్యటించలేదు. తాజాగా భారత్ చైనాల మధ్య సంబంధాలను పునరుద్ధరించేందుకు చర్చలు జరుగుతున్నాయి. రెండు రోజుల క్రితం భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ బీజింగ్ కు వెళ్లారు. చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ తో భేటీ అయ్యారు. రెండు దేశాల మధ్య చోటుచేసుకున్న ఇటీవలి పరిణామాల గురించి చర్చించారు.

# ఏబీ వెంకటేశ్వరావుకు భారీ ఊరట...

ఈ పరిణామంతో వెంకటేశ్వరరావుకు చాలా కాలంగా వేధిస్తున్న న్యాయపరమైన చిక్కుల నుంచి విముక్తి కలిగినట్టయింది.

**హైకోర్టు తీర్పు... కీలక మలుపు**

ఏబీ వెంకటేశ్వరరావు తనపై దాఖలైన కేసులను సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. విజయవాడలోని స్పెషల్ జడ్జి ఫర్ ఎస్పిఈ మరియు ఏసీబీ కేసుల ముందు దాఖలైన ఎఫ్ఐఆర్, తదుపరి ఛార్జిషీట్‌లను రద్దు చేయాలని కోరుతూ ఆయన క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. వెంకటేశ్వరరావు వాదనలను విన్న హైకోర్టు, ఆయనకు అనుకూలంగా తీర్పునిస్తూ, ఏసీబీ నమోదు చేసిన కేసులను కొట్టివేసింది. ఈ తీర్పు వెంకటేశ్వరరావు కేసులో ఒక కీలక మలుపుగా మారింది. హైకోర్టు తీర్పు తర్వాత, ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయకూడదని నిర్ణయించుకుంది. ఇది వెంకటేశ్వరరావుకు మరింత ఊరటనిచ్చింది.

**ప్రభుత్వ ఉత్తర్వులు: విచారణల నిలిపివేత**

హైకోర్టు తీర్పు, ప్రభుత్వ నిర్ణయం నేపథ్యంలో, వెంకటేశ్వరరావుపై కొనసాగుతున్న అన్ని తదుపరి చట్టపరమైన మరియు శాఖాపరమైన చర్యలను నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలను వెంటనే అమలు చేయాలని డీజీపీని ఆదేశించారు. ఈ నిర్ణయంతో, వెంకటేశ్వరరావుపై సుదీర్ఘకాలం పాటు కొనసాగిన న్యాయపరమైన వివాదాలకు అధికారికంగా తెరపడింది

# పొలం పిలుస్తోంది - మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టండి





అక్షర విజేత గుడిబండ

మండల పరిధిలోని హీరేతుర్పి మరియు కె ఎన్.నాగేపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు మండల వ్యవసాయ అధికారి వీర నరేష్ మాట్లాడుతూ గ్రామంలో సాగుచేసిన మొక్కజొన్న పంటను పరిశీలించి మొక్కజొన్నకు కత్తెర పరుగు ఆశించిందని ఎకరాకు 100 గ్రాముల ఇమామెక్టిన్ బెంజోయేట్ అనే మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ఈనెల 17,18 తేదీన మంచి పదునైన వర్షపాత సూచన కలదని వేరుశెనగ, కంది పంటలను సాగు చేయొచ్చని తెలిపారు. వేరుశనగ ఎకరాకు 60 కేజీల విత్తనం ఉపయోగించాలని కిలో విత్తనానికి 2యం.ఎల్. కాన్ఫిడెర్ అనే మందును కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. దీనివలన వేరు పురుగు మొదలుకొల్లు వైరస్ తెగులును మొదటి 30 రోజులు నివారించుకోవచ్చని తెలిపారు.వేరు కుళ్ళు తెగులు నివారణక మంకోజీబ్ అనే మందు ఒక కిలో విత్తనానికి మూడు గ్రాములు కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రకృతి సేద్యంలో సాగుచేసిన పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మంజుల శారద, రైతు సేవ అధికారులు జ్యోతి, ప్రకృతి సేద్య విభాగ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు

# కారంచేడు కన్నీటి వ్యధకు 40 ఏళ్ళు?

**4 దశాబ్దాల కారంచేడు గాయంపై...కారం చల్లుతున్న పవన్ కళ్యాణ్ సనాతన గేయం.**
**అణచివేత %ఊ% అస్పృశ్యతలే ప్రధాన మూల క్రియాశీల సూత్రాలైన ...మనువాద బీజాలు కలిగిన సనాతన ధర్మానికి పవన్ కల్యాణ్ బ్రాండ్ అంబాసిడర్ గా**
**వ్యవహరించడం భారత్ లౌకిక తత్వానికి సర్వమత సమానత్వానికి ప్రమాదం విఘాతం**
**ఎన్నికలకు ముందు ...తాను %ఊ% కుటుంబం క్రైస్తవులమని %ఊ% జోర్డాన్ లో బాప్టిజం తీసుకున్నామని బైబిల్ చేతబట్టి నమ్మబలికి ...గెలిచాక సనాతధర్మాన్ని కపాడతానని అందుకు**
**ప్రాణ త్యాగం చేస్తానన్న పవన్ కళ్యాణ్ విచిత్ర/వికృత వైఖరి... మత విద్వేషాలను రెచ్చగొట్టడమే.**
**రాజ్యాంగబద్ధ/బాధ్యతాయుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పదవిలో ఉంటూ...సనాతన /హిందూ ధర్మానికి ప్రచారకర్తగా నిస్సిగుగా వ్యవహరిస్తూ మత సామరస్యానికి విఘాతం కలిగిస్తున్న పవన్ కళ్యాణ్ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి.**
**మత విద్వేషాలు రెచ్చగొడుతున్న పవన్ కళ్యాణ్ ను మంత్రి వర్గం నుండి వెంటనే సస్పెండ్ చేయాలి. లేకుంటే ముఖ్యమంత్రి చంద్రబాబే తెర వెనుక నుండి పవన్ కళ్యాణ్ ను నడిపిస్తున్నట్టు ప్రజలు భావిస్తారు**
**మహనీయులు అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి ఆలంబనగా భారత దేశ మూలవాసుల దళితుల ఆత్మ గౌరవం %ఊ% సామాజిక భద్రతలకు నాంది ప్రస్తావనగా 4 దశాబ్దాల నాటి కారంచేడు రక్తక్షేత్రం ...**
**దళితులు %ఊ% బలహీన వర్గాలకు " పెద్దన్న"గా ఎదిగిన ఉనికి ప్రస్థానాన్ని ఘనంగా చాటుకున్న "విశ్వసనీయ మాదిగ సామాజిక వర్గం"పై నాటి టీడీపీ హయాంలో ఎన్ టీ రామారావు కమ్మ బంధు సామాజిక వర్గం సాగించిన దమనకాండ మారణకాండ మూకుమ్మడి దాడికి నేటికి 40 సం.లు.**
**స్వజాతి కమ్మ సామాజిక వర్గానికి చెందిన నిందితులు నేరగాళ్లకు ...నిస్సిగ్గుగా సహాయ సహకారాలుఅండదండలు వారిని కాపాడే ప్రయత్నం చేసిన నాటి ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు.**
**మాదిగ సామాజిక వర్గ గర్భిణీ స్త్రీల %ఊ% పిల్ల తల్లులపై సైతం మనువాద కమ్ముల దాష్టీకం దుశ్శాసన పర్వం**
**మారణాయుధాలతో కారంచేడు మాదిగపల్లె ప్రజలపై పట్టపగలే మారణాయుధాలతో వేటాడి వెంటాడి మాతణోమ సృష్టించిన అధికార కమ్మ కుల పైశాచికత్వం వైపరీత్యం అమానవీయ మారణకాండ**
**బిక్కు బిక్కుమంటూ ప్రాణాలు అరచేత పట్టుకుని బ్రతుకు జీవుడా అని పరుగులు పెట్టిన పేద మాదిగ ప్రజలు**
**నిందితులు నేరగాళ్లను వదిలేసి సిగ్గూ లజ్జా లేకుండా బాధితులుబ్%ఊ% నిరసనకారులపై పోలీస్ వ్యవస్థ సాగించిన దాష్టీకం దమనకాండ చరిత్రలో మాయని మచ్చగా మిగిలిపోయింది.**
**మాదిగలనుబ్ దళితులను పశు మల మూత్రాల కన్నా హీనంగా చూస్తున్న మనువాదాన్ని మనువాద ప్రజ్వలిత సనాతన ధర్మాన్ని భారత దేశంలో బహిష్కరించాలి బ్యాన్ చెయ్యాలి**
**అధికారం అండ దండలతో మాదిగ ప్రజలపై నాడు మనువాద కమ్మ అగ్ర కులం బలహీన మాదిగ సామాజిక వర్గంపై రక్తపాతం సృష్టిస్తే ... నేడు నీతిబాహ్యంగా ...అదే మనువాద అగ్రకుల పార్టీలకు**
**తొత్తులుగా బానిసలుగా పాలేరులుగా వ్యవహరిస్తూ అంబేద్కర్ భావజాలం సిద్ధాంతం ) తత్వాలకు తిలోదకాలిచ్చి సదరు ఆధునిక మనువాదాన్ని మాదిగ పల్లెల్లోకి చూపించే విఫలయత్నం ) దుస్సాహసం చేస్తున్న మాదిగజాతి వి"నాయకుణ్ణి"**
**మట్టి జరిపించండి. కారంచేడు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించండి**
**ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్విద్యావేత్త %ఊ% న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ పిలుపు**

అక్షర విజేత చిలువూరు
జీవ జలాన్ని ( త్రాగే నీటిని) కలుషితం చేస్తున్న నాటి ఎన్ టి రామారావు ముఖ్యమంత్రిత్వంలో టీడీపీ హయాంలోని పెత్తందారీ కమ్మ కుల పైశాచికత్వాన్ని వైపరీత్యాన్ని దాష్టీకాన్ని ప్రశ్నించినందుకు నాటి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కారంచేడులో అంబేద్కర్వాద దళిత మాదిగ సామాజిక వర్గంపై పట్టపగలు సాగించిన మారణకాండ రక్తపాతంకు నేటికి 4 దశాబ్దాల కాలగమనం కాలాతీతంగా సాక్షీభూతంగా నిలుస్తున్నది. దళితులను మాదిగలను పశువుల మలమూత్రాల కన్నా హీనంగా పరిగణించే భారత దేశంలో వేల సం.లు గా వేళ్ళూనుకు పోయిన మాలిన్యం మనిషిలో సాటి మనిషి యెడల నిగూఢంగా దాగి ఉండే మానవత్వ పరిమళాన్ని సైతం ఏవిధంగా సర్వ నాశనం చేస్తుందో కారంచేడు దుర్ఘటన కళ్లకు కట్టినట్టు సాక్షాత్కరిస్తుంది. భారత దేశ సామాజిక వ్యవస్థలో అంబేద్కర్కర్ వాద బలహీన దళిత వర్గాల అవస్థలు ఈపాటివో కారంచేడు రక్త క్షేత్రం సాక్షీభూతంగా నిలుస్తున్నది. మనువాద బ్రాహ్మణీయ నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో అన్నెం పున్నెం ఎరుగని బలహీన వర్గాల దీన స్థితిగతులు కళ్ళముందు కదిలి కళ్ళను చెమరింపజేయక మానవు. నాడు కారంచేడు చుట్టుపక్కల గ్రామాల అన్ని దళిత గిరిజన బలహీన వర్గాలకు "పెద్దన్న"గా అండదండలు అందించిన పర్యవసానమే ...తమ పెత్తనం ఎక్కడ ప్రశ్నార్ధకం అవుతుందో అన్న ఆందోళనలో %ఊ% ఆత్మ రక్షణలో కుట్రల కమ్మ సామాజిక వర్గం చారిత్రక ఆదిజాంబవ వారసులు మాదిగ సామాజిక వర్గంపై సాగించిన అమానవీయ మారణకాండకు పరాకాష్ట నిలువెత్తు సాక్ష్యమే చరిత్ర మరచిపోని కారంచేడు దుర్ఘటన. సాటి మనిషి యెడల సానుభూతి దయ మానవత్వం కనుమరుగైన వేళ పట్టపగలు మాదిగలపై వేట కొడవళ్ళు , గండ్రగొడ్డల్లు , మారణాయుధాలతో విచక్షణారహితంగా కారంచేడు కమ్మల రక్కసి మాదిగ పల్లెపై విరుచుకుపడి మాదిగ ప్రజల మనుగడపై మరణ సంతకం చేసిన వైనం చూసినవారిన కాదు ఉన్నవారిని సైతం భయకంపితులను చేస్తుంది. గర్భిణీ స్త్రీ పిల్ల తల్లి అని కూడా చూడకుండా నాటి అధికార టీడీపీ అండ దండలతో నాటి ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు కమ్మ కుల బంధు వర్గం నెరపిన దమనకాండ సామాజిక స్పృహ కలిగిన వారిని సైతం భయ కమిటీలను చేస్తుంది. ఈ క్రమంలో సమాజానికి రక్షణ కల్పించాల్సిన పోలీస్ వ్యవస్థ నాటి ముఖ్యమంత్రికి మరియు వారి కమ్మ కుల దురహంకారానికి అక్షక్ వ్యవస్థగా వ్యవహరిస్తూ బాధితులను / నిరసన కారులను ఇబ్బంది పెట్టిన వికృత వైనం ఎన్నటికీ క్షమించరానిదీ. దానికి తోడు భారత న్యాయ వ్యవస్థ కొన్ని సందర్భాలలో బాధిత వర్గాలకు అన్యాయం చేసినప్పటికీ నాడు బాధితులకు అండగా నిలిచిన ఉద్యమకారుల రాజీలేని నిస్వార్థ పోరాట ఫలితంగా భారత అంటున్న న్యాయ స్థానం ద్వారా కొంత మేరకు న్యాయం జరిగినప్పటికీ అప్పటికి జరగాల్సిన కాలయాపన జరిగిపోయింది. ( %ణవశ్రీఖఎ జీబర్అఎవ అం ణవఅఖశ్రీ శీట జీబర్అఎవ%)తదనంతరం భారత సమాజంలో అనేక సం కాలిన పరిణామాలు సంభవించాయి. ఏది ఏమైనప్పటికీ ఇప్పటికీ కొన్ని ప్రాంతాలలో దళిత గిరిజనులపై మనువాదుల దమన కాండలు కొనసాగుతుండడం గర్హనీయం. మూలవాసుల ఓట్లతో గద్దెనెక్కుతున్న అగ్రవర్ణ భూస్వామ్య పార్టీలు గెలిపించిన వారిపైనే మారణ కాండలు కొనసాగించడం %ఊ% రక్తపాతంవ సృష్టించడం అత్యంత హేయమైనది. పరిపూర్ణంగా బాధితులకు న్యాయం చేయడంలో %ఊ% రక్షణ కల్పించడంలో పైకి విఫలమవుతున్నట్టు కనబడుతున్నప్పటికీ అసలు పాలక వర్గాలకు బాధితుల పక్షాన నిలబడటానికి అంతర్గతంగా ఇష్టం ఉండదనే దృగ్విషయాన్ని బాధిత వర్గాలు తెలుసుకుని ఐకమత్యమే పరమాయుధంగా బాధిత వర్గాలు భావించిన నాడు మహనీయ మన మనుగడ కోసం జీవితాన్ని %ఊ% కుటుంబాన్ని సైతం త్యాగం చేసిన విశ్వ విఖ్యాత అంబేద్కర్ రాజ్యాంగాన్ని బలమైన ఆయుధంగా మలుచుకున్న నాడే సదరు బాధిత వర్గాల మనుగడ ద్విగుణీకృతం అవుతున్నది స్పష్టం.ఈ నేపథ్యం ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేనాధిపతి వికృత సనాతన ప్రవవర్తన దేశ మూల వాసులను దళితులను విస్మయానికి గురి చేస్తున్నది. సర్వమత సమానత్వ లౌకికవాద రాజ్యాంగ పరిపాలన సాగుతున్న విశ్వ విఖ్యాత ప్రజాస్వామ్యంలో అంతర్భాగమైన ఆంధ్ర ప్రదేశ్ లో పవన్ కళ్యాణ్ అతి సహజ ప్రక్రియ %ఊ% వింత ప్రవర్తన ప్రజలకు వింతగా గోచరిస్తుంది. ఎన్నికల పూర్వం %ఊ% పిదప పవన్ కల్యాణ్ సనాతన హావభావాలు వేషధారణలు మన దేశ లౌకిక తత్వాన్ని ప్రజాస్వామ్య పిపాసను ప్రశ్నార్ధకం చేస్తుందనడలో ఎలాంటి సందేహం ఎంత మాతెమ లేదు. సర్వ మానవ సౌభ్రాతృత్వాన్ని సకల మత సామరస్యాన్ని కాపాడవలసిన బాధ్యతాయుత రాజ్యాంగ బద్ధ పదవిని వెలగబెడుతున్న ఉప ముఖ్యమంత్రివర్యుల వారు మేకవన్నె పులిలా సనాతన ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్ల వ్యవహరించడం సిగ్గు చేటు కాదా మరి. సదరు వైఖరి అతని సినీ జీవితానికి విరుద్ధంగా "లెక్కలేని తిక్కలా" గోచరించడం విడ్డూరమే మరి.కారంచేడు కన్నీటి వ్యధ పర్యావసాన క్రమంలో బాధిత వర్గాల అంబేద్కర్ భావజాల వర్గాల ప్రవర్తనా తీరుతెన్నులను కూడా ఈ సందర్భంగా బేరీజు







వేసుకోవాల్సిన ఆవశ్యకత ప్రస్తుతం కనబడుతున్నది. నాడు బాధిత వర్గాలుగా / బాధిత వర్గాలకు మద్దతుదారులుగా బాధితుల పక్షాన నిలబడి కలబడి రాజీలేని నిస్వార్థ సామాజిక చైతన్యం %ఊ% పోరు ఒక పక్కన కనబడుతుంటే అదే బాధిత సామాజికవర్గానికి "మాదిగ" కులం పేరుమీద 3 దశాబ్దాల పైబడి సామాజిక న్యాయం కోసం ఒక భావావేశ బ్లాక్ మెయిలింగ్ వికృత ఉద్యమాన్ని నడుపుతున్నానని డాంబికాలు పోతున్న ఒక వి"నాయకుడి" స్వార్థ పరాకాష్ఠ మాదిగ జాతి మనుగడ , జవసత్వాల ను నిర్వీర్యం %ఊ% ప్రశ్నార్థకం చేస్తున్నది. జీవితాంతం మనువాదంపై రాజీలేని పోరాటం చేసి %ఊ% మనువాదాన్ని తగలబెట్టిన మహానుభావుడు అంబేద్కర్ భావజాల స్ఫూర్తితో మాదిగ దండోరా ఉద్యమం నకు సారధ్యం వహిస్తున్నానని బహిర్గత బల ప్రదర్శన చేస్తూ అంతర్గతంగా అంబేద్కర్ భావజాలాన్ని సైతం మరణ దయ్యపైకి తోసి అంబేద్కర్ భావజాలానికి పూర్తి విరుద్ధంగా మాదిగ వాడల్లో బలవంతంగా మనువాద భావజాల బీజాల్ని నాటే ప్రయత్నం చేస్తున్న దుష్క్రియాపరత్వాన్ని రూపుమాపాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉన్నదన్నది నిర్వివాదాంశం. సామాజిక న్యాయం / %ాజ% రిజర్వేషన్ల సూక్ష్మీకరణ సాధనకై పంజాబ్ మాదిగల వలె అంబేద్కర రాజ్యాంగ స్ఫూర్తితో సుప్రీం కోర్టులో న్యాయ పోరాటం చేయకుండా కేవలం మనువాద రాజకీయ పార్టీల చుట్టూ మాదిగజాతిని 40 సం.లు నిర్విరామంగా ప్రదక్షిణలు చేయించి ప్రతి సారీ సదరు పార్టీల నుండి ప్యాకేజీలు పొంది మాదిగ జాతి దండోరా ఉద్యమాన్ని సైతం నిస్సిగ్గుగా ఒక తరాలు తరగని ఆర్థిక వనరుగా మలచుకున్న వైనం మాదిగ జాతి సదరు వి"నాయకుడు" చేసిన స్వజాతి ద్రోహంగా/నేరంగా చరిత్రలో నిలిచి పోతుంది నిస్సందేహంగా. మాదిగ జాతి భవిష్యత్ ను %ఊ% అంబేద్కర్ భావ జాల స్ఫూర్తిని కాపాడానికి నిజమైన మాదిగజాతి బిడ్డలు / ప్రతినిధులు ముందుకు రావాలని తద్వారా సదరు మోసగాడి కబంధ హస్తాల నుండి జాతిని కాపాల్సిన గురుతర బాధ్యత మీ/మన పైనే ఉందని గుర్తుచేస్తూ నిస్తేజంలో కోరుకుపోకుండా ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలని అభిలషిస్తున్నాను ఈ నేపథ్యంలో సనాతన ధర్మం పేరుతో రాష్ట్రంలో మనువాద హిందూ మతోన్మాద విష బీజాలు వెదజల్లుతూ మత సామరస్యానికి విఘాతం కలుగజేస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను వెంటనే సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలని లేనిచో...ముఖ్యమంత్రి చంద్ర బాబు పవన్ కళ్యాణ్ నోట చంద్రబాబే సనాతన గేయాన్ని ఆలపిస్తున్నారని భావించవలసి వస్తుంది హెచ్చరిస్తున్నాం

## భవిత కేంద్రంలో చిన్నారులకు ఫిజియోథెరపీ కార్యక్రమం...



అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు భవిత కేంద్రం నందు ఫిజియోథెరపీ అవసరం పిల్లలకు ఫిజియోథెరపీ క్యాంప్ బుధవారం నిర్వహించడం జరిగింది. వారి అవసరాలకు అనుగుణంగా పలు రకాల వ్యాయామాలు చేయించారు సమగ్ర శిక్ష ద్వారా అమలవుతున్న థెరపీ సర్వీసులను పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ టీ.ఎన్.ఎస్ సోమేశ్వరరావు , ఐ.ఈ.ఆర్.పి. లు ఎమ్. నాగ గోవింద్, ఆర్.నారాయణ రావు, ఆయా,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ జన్మదిన వేడుకలు

అక్షర విజేత మడకశిర
మండల పరిధిలోని ఆమిదాలగొంది గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర వృద్ధాశ్రమంలో బుధవారం శ్రీ సత్య సాయి జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పార్టీ వివిధ విభాగాల కమిటీ సభ్యులు నాయకులతో కలిసి వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.అనంతరం వృద్ధులకు పాలు బ్రెడ్డు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలను ఉషశ్రీ చరణ్ గారు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కమిటీ సభ్యులు సత్యనారాయణ యాదవ్ మరియు వివిధ విభాగాల కమిటీ సభ్యులు శేషాద్రి నరసింహ మల్లికార్జున ఏ ఆర్ రోప్పం మంజు సికిందర్ ఛత్రం మంజు టీడిపల్లి రంగనాథ్ నాగభూషణ్ రెడ్డి శ్రీరామ్ రెడ్డి తిప్పేస్వామి హరిప్రసాద్ తురకవాండ్లపల్లి చిరంజీవి కిషోర్ రవికుమార్ టౌన్ కమిటీ సభ్యులు జబీవుల్లా ధను రఘు తదితరులు పాల్గొన్నారు

## హలో బిసి ఛలో విజయవాడ

### బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు చల్లా అనుదీప్



అక్షర విజేత,ప్యాపిలి:
దేశవ్యాప్తంగా ఓబీసీల డిమాండ్లను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వినిపించేందుకై జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లకా వెంగళరావు యాదవ్ ఆధ్వర్యంలో నేడు విజయవాడ కేంద్రంగా తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ బీసీ మహాసభలకు ఓబీసీలు స్వచ్ఛందంగా తరలిరావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు చల్లా అనుదీప్ బుధవారం పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా యువజన అధ్యక్షులు చల్ల అనుదీప్ మాట్లాడుతూ బీసీల హక్కుల సాధనే ధ్యేయంగా మహాసభలను నిర్వహిస్తున్నామని ఈ మహాసభలకు కేంద్ర, రాష్ట్ర మంత్రులతో పాటు ప్రముఖులు హాజరవుతున్నారని, మన గళం వినిపించడానికి ఇది సరైన సమయమని బీసీలంతా ఒక తాటిపైకి వచ్చి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

# ప్రత్తిపాటి ఆదేశాలతో పార్టీలకు అతీతంగా వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు:మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

అక్షర విజేత చిలకలూరిపేట
స్థానిక పురపాలక సంఘ పరిధిలోనీ వివిధ వార్డులలో జరుగుతున్నఅభివృద్ధి పనులు,మరియ మంచినీటి సరఫరా పై ప్రజల నుంచి వచ్చిన విన్నతలను స్వయంగా ఆయా ప్రాంతాలకు వెళ్లి పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పట్టణాభివృద్ధి పై జరిపే ప్రతి సమీక్ష సమావేశంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది.ఆయా సమీక్ష సమావేశాలకు కొంతమంది కౌన్సిల్ సభ్యులు హాజరైన హాజరు కాక పోయినపార్టీలకు అతీతంగా రాగద్వేషాలకు పోకుండా, ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని వారి ఆదేశానుసారం పట్టణ ప్రాంతాల్లో ఉన్న అన్ని వార్డుల పరిధిలో పార్టీలకు అతీతంగా రోడ్లు , డ్రైనేజీ లు, కల్వర్టులు, పైపు లైన్ మరమ్మతులు.నూతన పైపు లైన్ నిర్మాణాలు చేపట్టటం జరుగుతుందని తెలిపారు.దాంట్లో భాగంగానే వార్డుల్లో పర్యటించి జరుగుతున్న పనులను. అదే విధముగావార్డుల పరిధిలో ఇంకేమైనా సమస్యలు ఉన్నాయో.స్థానిక నాయకులను సంప్రదించి వాటి కృషి చేయాలని ఎమ్మెల్యే ఆదేశాలతో 9,11 వార్డులలో పర్యటిస్తున్నట్లు తెలిపారు.ఆయా పర్యటనలో వారి వెంట మున్సిపల్ ఏ ఈ మణి కుమార్,టీడీపీ నాయకులు బెజ్జం రవి,దాసు,ఫ్రాన్సిస్,తదితరులు ఉన్నారు




# జాతీయ స్థాయి ర్యాంకుల్లో గురుకుల విద్యార్థులు



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రపంచవ్యాప్తంగా ఇటీవల నిర్వహించిన సైన్స్ అండ్ ఒలింపియాడ్ ఫౌండేషన్ పరీక్షలో ఐదుగురు విద్యార్థులు ఇంటర్నేషనల్ స్థాయిలో ర్యాంకులు సాధించారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ బి. రాజారావు చెప్పారు. తాడేపల్లిగూడెం మండలం పెద తాడేపల్లి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బుధవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ రాజారావు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి అన్ని సబ్జెక్టులో నైపుణ్య అభివృద్ధిని పెంపొందిం చుకోవాలన్నారు, ఉపాధ్యా యుల సహకారంతో ప్రతి విద్యార్థి కృషి పట్టుదల కలిగి ఉంటే ఎంచుకున్న రంగంలో విజయం సాధిస్తారన్నారు ఇటీవల ప్రపంచ స్థాయిలో 72 దేశాల నుంచి 92,499 పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు సైన్స్ అండ్ ఒలింపియాడ్ ఫౌండేషన్ పరీక్షలో పాల్గొన్నారని తెలిపారు దీనిలో భాగంగా అంబేద్కర్ గురుకులం పాఠశాల నుంచి ఈ పరీక్షకు 158 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో ఐదుగురు విద్యార్థులకు ఇంటర్నేషనల్ స్థాయిలో ర్యాంకులు లభించడం అభినందనీయం అన్నారు ఎస్ ఓ ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలో సిహెచ్. సాహస్ హిందీలో 131వ ర్యాంకు, డి. హర్షవర్ధన్ హిందీలో 150 ర్యాంకు, ఏ. పాల్సన్ హిందీలో 149వ ర్యాంకు, జి హర్షవర్ధన్ హిందీలో 176 వ ర్యాంకు, టి. మురళి మ్యాథ్స్ లో 1210వ ర్యాంకు లు సాధించడం పాఠశాలకు గర్వకారణం అన్నారు ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల సహకారంతో ఇంటర్నేషనల్ స్థాయిలో తమ పాఠశాలకు గుర్తింపు లభించింది అన్నారు .అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు గురుకుల పాఠశాలల డిసిఓ ఉమా కుమారి, ఉపాధ్యాయులతో పాటు తోటి విద్యార్థులు ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి సర్వ తో ముఖాభివృద్ధికి బృహత్తర ప్రతిపాదనలు సిద్ధం చేసిన ప్రభుత్వ విప్ దివ్య.






అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని పట్టణ సర్వతోముఖాభివృద్ధికి బృహత్తర ప్రతిపాదనలు సిద్ధం చేసిన ప్రభుత్వ విఫ్ తుని ఎమ్మెల్యే యనమల దివ్య ప్రతిపాదిత ప్రణాళికలకు అనుమతులు కోరారు.ఇవాళ కాకినాడలో జరిగిన డీడీ ఆర్సీ సమావేశంలో మున్సిపల్ మంత్రి పి.నారాయణకు ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను అందజేశారు.పట్టణంలో రోడ్లు, డ్రైన్లు కల్వర్టుల నిర్మాణానికి సంబందించిన 13కోట్ల 40 లక్షల ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్నాయని, అదేవిధంగా రాజీవ్ గృహకల్ప వద్ద కోటి70లక్షల ప్రతిపాదనలకు అనుమతులు ఇవ్వాలని యనమల దివ్య మున్సిపల్ మంత్రి నారాయణను కోరారు.అలాగే కొండవారిపేట వద్ద అండర్ పాస్ నిర్మాణ పనులకు అనుమతులు ఇప్పించాలని కోరిన ఆమె ఇసుకలో పేట వద్ద డంపింగ్ యార్డ్ కు రెండున్నర ఎకరాల భూసేకరణకు అనుమతులను కోరారు.అలాగే ఆర్ అండ్ బీ రోడ్ల అనుసంధానం ప్రతిపాదనలకు కూడ త్వరితగతిన అనుమతులు ఇవ్వాలని యనమల దివ్య కోరారు.



## రావికంపాడు గ్రామంలో ప్రజా దర్బార్ కు విశేష స్పందన.... -ప్రభుత్వం విప్ దివ్య.

అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం ఇది మీ ప్రభుత్వం... ప్రజా ప్రభుత్వం..మీ సమస్యల పరిష్కారానికి నేను తోడుగా ఉంటా.తొండంగి మండలం రావికంపాడులో జరిగిన ప్రజా దర్బార్ కు హాజరైన ఎమ్మెల్యే యనమల దివ్య ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.కొన్ని సమస్యలను మరి కొన్ని సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి సుర్ల లోవరాజు మండల టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు,అరిగెల నర్సింహమూర్తి, బంటుపల్లి అన్వేష్, దూలం మురళి, బైరవర్జుల చందు కొయ్యా కేశవ్ గ్రామ కూటమి నాయకులు సిద్దా రాంబాబు,వెల్నాటి పాపయ్యరాజు వెల్నాటి మురళి,వెల్నాటి భరత్ నీటిసంఘం అధ్యక్షులు పోసిన చక్రరావు,వెల్నాటి గంగాధర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పిల్లలకు సిగరెట్లు విక్రయిస్తున్న షాపు కు శ్రీమాన్



అక్షర విజేత గోపాలపట్నం:: చిన్నపిల్లలకు సిగరెట్లు విక్రయిస్తున్న షాపులకు గోపాలపట్నం పోలీసులు జరిమానా విధించారు,ఈ మధ్యకాలంలో పిల్లలు ధూమపానం కు అలవాటు పడి ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు,దీనిపై దృష్టి సారించిన గోపాలపట్నం పోలీసులు పిల్లలకు సిగరెట్లను విక్రయిస్తున్న షాపులపై నిఘా పెట్టి సిగరెట్లు విక్రయిస్తున్న షాపు యజమానులకు 200 రూపాయల జరిమానా విధించారు, ఇకపై చిన్నపిల్లలకు సిగరెట్లు విక్రయించిన ఎడల కఠినమైన చర్యలు తీసుకుంటామని షాపు యజమానులకు హెచ్చరించారు.

# మధ్యవర్తిత్వం అవగాహనపై ర్యాలీ

అక్షర విజేత, పశ్చిమగోదావరి జిల్లా, బ్యూరో: రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు తాడేపల్లిగూడెం 11 వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ భాషా ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వంపై అవగాహన ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా కేసును రాజీ చేసుకున్నట్లయితే డబ్బు సమయం కూడా ఆదావుతుందని అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే మాధవి, జూనియర్ సివిల్ జడ్జి సూర్య కిరణ్, ఫస్ట్ క్లాస్ అడిషనల్ జడ్జ్ లలితా దేవి, రెండవ అదనపు సివిల్ జడ్జ్ అన్నామని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ కిషోర్ న్యాయవాదులు పాల్గొన్నారు.






# రాజుపాలెం మండలంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు పర్యటన

అక్షర విజేత గణపవరం, కూబాద్ పురం, రాజుపాలెం, చౌట పాపాయపాలెం, బ్రాహ్మణ పల్లె బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు రాజుపాలెం మండలంలోని గణపవరం, కూబాద్ పురం, రాజుపాలెం, చౌట పాపాయపాలెం, బ్రాహ్మణ పల్లె గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు. గణపవరం గ్రామంలో పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ విద్యుత్ పలకలను నిర్మించుకున్న లబ్ధిదారును అభినందించారు. సూర్యఘర్ పథకం ద్వారా ఉచిత విద్యుత్ తో పాటూ ప్రభుత్వానికి విద్యుత్ అమ్మి ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. నియోజక వర్గంలో 10,000 మంది లబ్ధిదారుల ఇళ్లపై సూర్యఘర్ పథకం ద్వారా సౌర పలకలు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కుబాద్ పురం మండల ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులలో అభ్యాస ప్రమాణాలను పరీక్షించారు. సమగ్రంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సన్నబియ్యంతో రుచికరమైన భోజనం అందించాలన్నారు. రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి కార్పులకు మొదటి ఎంపిక ప్రభుత్వ ఆసుపత్రులే అయ్యేలా సిబ్బంది .

# జగన్నాధపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం.... -వ్యవసాయ శాఖ ఏడిఏ పద్మశ్రీ.




అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం జగన్నాధపురం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు పద్మశ్రీ మాట్లాడుతూ వరి నారుమడి సాగు వివరాలు మరియు వరి విత్తనశుద్ధి గురించి వివరించడం జరిగింది వరి విత్తనాలకు సుడోమోనాస్ పౌడర్ తో విత్తనశుద్ధి చెయ్యడం ద్వారా వరిలో వచ్చే తెగుళ్లను అరికట్టవచ్చునని చెప్పారు . మెరక భూములలో రాగులు మినుములు కందులు సాగు చెయ్యమని చెప్పారు. తొలకరి మినికిట్ మినుములు, వరి పంట గట్లపై సాగు చెయ్యటానికి కందులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయి అని వారికి చెప్పడం జరిగింది. అలాగే వరి పంట సాగు చేసే ప్రతి రైతు పంటల బీమా చేయించుకోవాలని చెప్పారు. ఎకరానికి 769/- రూ కట్టి పంటల బీమా మీ సేవ నందు చేయించి కోవాలని చెప్పారు .క్రాప్ లోన్ తీసుకొనే రైతులకు బ్యాంకు వాళ్ళే భీమా చేస్తారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఎ టు ఏ డి ఏ రాబిన్ , ఏ.ఈ.ఓ.లు జగ్గ అప్పారావు , సురేష్, వి ఏ ఏ బ్రహ్మనాయుడు మరియు గ్రామ నాయకులు సత్యనారాయణ , బాబులు, మరియు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పేటలో రోడ్లపై పశువులు యజమానులకు పురపాలక సంఘం హెచ్చరిక

### కేసులు కూడా నమోదు చేయబడతాయి: మున్సిపల్ కమిషనర్



అక్షర విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పురపాలక సంఘం పరిధిలో రోడ్లపై పశువులను వదిలివేస్తున్న యజమానులకు పురపాలక సంఘం గట్టి హెచ్చరిక జారీ చేసింది. పట్టణంలో ఆవులు, గేదెలు రోడ్లపై తిరగడం వల్ల తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబుతెలిపారు.అంతేకాకుండా, పశువుల వల్ల పారిశుద్ధ్య పనులకు కూడా ఆటంకం కలుగుతోందని ఈ సమస్యను పరిష్కరించేందుకు పురపాలక సంఘం కఠిన చర్యలకు సిద్ధమైంది. రాబోయే మూడు రోజులలోపు తమ పశువులను రోడ్లపై వదిలివేయకుండా, వాటిని తమ సంరక్షణలో ఉంచుకోవాలని పశువుల యజమానులను ఆదేశించింది. ఈ ఆదేశాలను పాటించని పక్షంలో, పురపాలక సంఘం ఆ పశువులను స్వాధీనం చేసుకుని గోశాలకు తరలిస్తుందని హెచ్చరించింది. అంతేకాకుండా, సంబంధిత యజమానులపై చట్టపరమైన కేసులు కూడా నమోదు చేయబడతాయని మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబు స్పష్టం చేశారు.పట్టణ ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పారిశుద్ధ్యం పరిరక్షణకు ఈ చర్యలు తప్పవని పురపాలక సంఘం పేర్కొంది.

# మాజీ సీఎం జగన్ మానవత్వం ఉన్న మనిషిలా వ్యవహరించాలి



## -రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత-జగన్ రెడ్డిది నీచ చరిత్ర
## -మహిళా ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలకు ప్రసన్నకుమార్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు

అక్షర విజేత నక్కపల్లి,
పాయకరావుపేట :
మాజీ సీఎం, ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డి మానవత్వం ఉన్న మనిషిలా వ్యవహరించాలని రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత హితవు పలికారు.
సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం ఇక్కడి చేనేత సహకార సంఘం కార్యాలయానికి విచ్చేసిన ఆమె మీడియాతో మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ వ్యవహార శైలిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.రప్పా రప్పా అని వైసీపీ నేతలు అనడాన్ని జగన్ సమర్ధించడం పట్ల ఫైరయ్యారు. దీన్ని బట్టి చూస్తుంటే మాజీ సీఎం జగన్ మానవత్వం ఉన్న మనిషిలా వ్యవహరించడం లేదని ఎద్దేవా చేశారు.50 వేల ఓట్ల మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు.మహిళా ప్రజాప్రతినిధిపై అనుచిత వ్యాఖ్యల పట్ల ప్రసన్నకుమార్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.చెల్లి వరసయ్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్నకుమార్ చేసిన వ్యాఖ్యలను న్యాయస్థానాలు కూడా తప్పు పట్టిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. వైసీపీ శ్రేణుల వ్యవహార శైలి, ఆ వ్యాఖ్యలు జగన్ రెడ్డికి తప్పుల్లా కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దీన్ని బట్టి చూస్తుంటే ప్రసన్నకుమార్ రెడ్డి జగన్ దగ్గరే నేర్చుకున్నట్లు కనిపిస్తోందని చురకలు అంటించారు.రక్తం పంచుకుని పుట్టిన సొంత చెల్లి గురించే తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్ర జగన్ రెడ్డిది అని దుయ్యబట్టారు. రౌడీషీటర్లు ,బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పోగట్టుకోని ఆత్మహత్య చేసుకున్న వారినే జగన్ పరామర్శిస్తుండడం విచారకరమన్నారు. ప్రతిపక్ష నేత, మాజీ సీఎం జగన్ చేస్తున్న కార్యక్రమాలపై కూడా
ప్రజలు ఒకసారి ఆలోచన చేయాలని రాష్ట్ర హెూంమంత్రి అనిత హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్ (పద్దు),పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ వరహాలు బాబు,ఆ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, నియోజకవర్గ మహిళా విభాగం కన్వీనర్ రమకుమారి,వేంపాడు పిఎసిఎస్ చైర్ పర్సన్ వెలగా శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి శ్రీను, మజ్జూరి నారాయణరావు,చేనేత సహకార సంఘం ప్రతినిధులు,చేనేత కార్మికులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# ఎస్ అన్నవరం గ్రామంలో సూపరపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ దివ్య.





అక్షర విజేత కోటనందూరు.
కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని మండలం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి రిస్పాన్స్ లభిస్తుందని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారు.సుపరిపావనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇవాళ తుని మండల టీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి ఆధ్వర్యంలో ఎస్ అన్నవరం గ్రామంలో ఎమ్మెల్యే యనమల దివ్య ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం జనం ప్రభంజనంతో సాగింది.మహిళలు ఎదురేగి అభివృద్ధి ప్రదాయిని మా దివ్యమ్మఅంటూ మంగళహారతులు పట్టారు.తల్లికి వందనం అందిపుచ్చుకున్న
విద్యార్థులు ఫుల్ హ్యాపీతో యనమల దివ్యకు పుష్పాభిషేకంతో స్వాగత సుమాంజలి పలికారు.తొలుత మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు సీనియర్ నేత యనమల రాజేష్ స్థానిక సీనియర్ నేతలు పోలిశెట్టి రామలింగేశ్వర రావు,అప్పన రమేష్, చోడిశెట్టి గణేష్ లతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం ఇంటింటికీ వెళ్ళిన ఎమ్మెల్యే యనమల దివ్య ముందు సూపర్ సిక్స్ పథకాలతో తమ ఆర్థిక వెతలు నుంచి ఉపసమనం పొందామని సంతోషం వ్యక్తం చేశారు. బేష్ భేష్ పథకాలు భేష్ అఃటూ ఇది మంచి ప్రభుత్వం
మా ప్రభుత్వం అంటూ స్థానిక సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్ళారు.మీ సమస్యలకు పరిష్కార మార్గం చూపిస్తానని
ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు సుర్ల లోవరాజు,మోతుకూరి వెంకటేష్,ఎంపీపీ డాక్టర్ బొప్పన రాము, పుష్కర ఎత్తిపోతల పథకం వైస్ ఛైర్మన్ కుర్రా వెంకటరమణ ,అరిగెల నర్సింహమూర్తి పప్పు నవీన్,జక్కాన లోవరాజు
గాది శివాజీ,గ్రామ తెలుగు తెలుగు దేశం అధ్యక్షుడు బోడాల జమీలు, చోడిశెట్టి శేషగిరి, పందిరి చిన్నబ్బాయి,ఆకుల వరాల,సకురు నాగు,అడపా రమణ,అప్పన నాని, వంగలపూడి వాసు,కుసనం అజయ్, వంగలపూడి నూకరాజు,కంకిపాటి రమణ, చోడిశెట్టి శివరాం,ఉగ్గిన శ్రీను, వెలగా ప్రసాద్,ఉగ్గిన రాజు,ఏసుకోటి రాజా, బొబ్బిలి రమణ,సాకా రాము, తుమ్మలపల్లి నాని,సాకా రామకృష్ణ,నంబారు వెంకన్న, బందారు లక్ష్మణరావు,కాళ్ళ రాము జనసేన నాయకులు వంగలపూడి నాగేంద్ర, దండెం రామకృష్ణ వంగలపూడి వంశీ, నల్లమట్టి రాము చోడిశెట్టి
భాస్కర్,దుబాసి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.





# మానసిక ఆందోళనతొ యువతి ఆత్మహత్య

అక్షర విజేత::గోపాలపట్నం:: గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో వానపల్లి శృతి కీర్తన(18) అనే యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది,కీర్తన పాలిటెక్నిక్ పూర్తి చేసిన తరువాత %ూ్రా. జుజజు% పరీక్ష రాసింది,అయితే గవర్నమెంట్ ఇంజినీరింగ్ కాలేజీలో సీటు రాకపోవడం, తన ర్యాంకుకు ఒక ప్రైవేట్ కాలేజీలో మాత్రమే సీటు రావడం,అందులోను అధిక ఫీజులు ఉండడం వల్ల ఆమె తీవ్ర మానసిక ఆందోళనకు లోనైంది.ఈ నేపథ్యంలో,అదే రోజు సాయంత్రం ఆరు గంటల కు ఇంట్లో ఎవరూ లేని సమయంలో శృతి తన పడక గదిలోకి వెళ్లి లోపల తాళం వేసుకుని, రేకుల షెడ్‌కు ఉన్న రాడుకు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది,ఆమె తండ్రి గోపాలపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

# బీసీ ల మహా ధర్నాలో పాల్గొన్న మండల బిఆర్ఎస్ పార్టి నాయకులు

రాయికోడ్)
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షతన మంగళవారం నాడు హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద బిసి ప్రజా ప్రతినిధుల ఫారమ్ ఆధ్వర్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు 42శాతం రిజర్వేషన్లకు చట్టభద్దత కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని మండల బిఆర్ఎస్ పార్టి అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ ఆధ్వర్యంలో మహా ధర్నాలో పాల్గొనడం జరిగింది. వారి వెంట మాజీ వరం వైస్ చైర్మన్ తుకారాం, యూత్ అధ్యక్షులు అంజి ముదిరాజ్,సీనియర్ నాయకులు పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్, మాజీ సర్పంచ్ లు హన్మంతు,కృష్ణారెడ్డి, నాగరాజు,అశోక్,సీనియర్ నాయకులు రామన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

---



# నా చావుకు కారణం నా భార్య

## - సెల్ఫీ వీడియో తీసుకొని యువకుడు ఆత్మహత్య
## - సెల్ఫీ వీడియో తీసుకుంటూ ఆత్మహత్య చేసుకున్న బ్రహ్మయ్య







అక్షర విజేత తాడేపల్లి రూరల్:
నా చావుకు నా భార్య కారణం అంటూ ఓ యువకుడు సెల్ఫీ వీడియో తీసుకుంటూ ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. సేకరించిన వివరాలు ప్రకారం తాడేపల్లి పట్టణ పరిధిలోని నులకపేటలో నివాసం ఉండి పోతురాజు. శ్రీనివాసరావు ( లేటు) విజయ ప్రమీల ఏకైక కుమారుడు బ్రహ్మయ్య(25) సంవత్సరాలు సీసీ కెమెరా ల టెక్నిక్స్నిగా పనిచేస్తున్నాడు రెండు సంవత్సరాల క్రితం మంగళగిరి టిట్కో నివాసాల్లో నివాసముండే నారాయణ. వెంకటరమణ శ్రీదేవిలా కుమార్తె అయిన కౌశల్యతో సంబంధం కుదుర్చుకున్నారు. బ్రహ్మయ్యకు కౌశల్యకు వివాహం చేద్దామని అనుకున్న సమయంలో బ్రహ్మయ్య తండ్రి గుండెపోటుతో మృతించాడు. బ్రహ్మయ్య తండ్రి సంవత్సరకం అనంతరం కౌసల్యాను బ్రహ్మయ్య అంగరంగ వైభవంగా వివాహం చేసుకున్నాడు. వివాహం అయినప్పటి నుంచి కౌసల్య ప్రవర్తనలో నడవడికలో తేడా కనపడటంతో బ్రహ్మయ్య పలసార్లు అత్తమామలైన వెంకటరమణ ను శ్రీదేవిని హెచ్చరించాడు వారి ఇంటి కూడా పంపించేయడంతో శ్రీదేవి నులకపేటలో సొంత ఇంట్లో నివాసం ఉంటున్న బ్రహ్మయ్య దగ్గరకు భార్య వచ్చి బతిమిలాడి కాపురానికి వచ్చినట్లు బంధువులు తెలిపారు. అత్తగారి ఇంటికి వచ్చిన కౌశల్య తరచు అత్తతో గొడవలు జరగడంతో బ్రహ్మయ్య సొంత ఇంటి నుంచి ఉండవల్లి అమరావతి రోడ్ లోని సాయిబాబా గుడి వద్ద ఒక ఇంటిలో దిగాడు. అద్దె ఇంటికి వెళ్ళిన దగ్గర నుంచి శ్రీదేవి ఫోన్లో మాట్లాడుతుంటే పోలీసులు భార్యాభర్తల మధ్య గొడవలు జరిగాయి ఈలోగా ఆషాడ మాసం కావడంతో శ్రీదేవి మంగళగిరిలోని పుట్టింటికి వెళ్ళింది. ఏం జరిగిందో ఏంటో తెలియదు గాని మంగళవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో నా చావుకు నా భార్య కారణం అంటూ సెల్ఫీ వీడియో తీసుకొని ఉరివేసిన ఉరి వేసుకుంటున్న సంఘటన సైతం రికార్డ్ అయ్యేవిధంగా సెల్లు అమర్చి తన నివాసం ఉంటున్న అదే ఇంట్లో భార్య చున్నీతో ఫ్యానుకు ముడి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు జరిగిన ఈ సంఘటనపై సమాచారం అందుకున్న తాడేపల్లి పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు తల్లడిల్లిన తల్లి ఒక గాను కొడుకు తనకు తలకొల్లు పట్టకుండా ముందే చనిపోయాడు ఆయన చనిపోయి సంవత్సరం అవుతుంది నువ్వు కూడా చనిపోతే నేను ఏమి కావాలంటూ తల్లి కొడుకు మృతి బోధిస్తుంది ఇష్టం లేకపోతే విడాకులు తీసుకున్నామని చెప్పిన ఎలా ఎందుకు చేస్తున్నావు అంటే తల్లి ఆవేదన వ్యక్తం చేస్తుంది నా కొడుకు చావుకు కారణమైన శ్రీదేవిని ఆమె ప్రియుడిని శిక్షించాలని ఆ తల్లి డిమాండ్ చేసింది

# అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు కి అరుదైన గౌరవం ఇచ్చిన కూటమి ప్రభుత్వం :

## -కూటమి ప్రభుతాన్ని ఒప్పించి కృషి చేసిన దూ0డి రాకేష్ కు ప్రత్యేక అభినందనలు.......డా పాదర్తి

కావలి,
అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మ త్యాగానికి గుర్తుగా రాజధాని అమరావతి లోని శాఖమూరు పార్కు నందు 6.8 ఎకరాల భూమిని అమరజీవి పొట్టి శ్రీరాములు శృతి వనాన్ని ఏర్పాటు చేయడానికి,మరియు 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కి భూమిని కేటాయించడం ఇది ఈ రాష్ట్రంలోనే కాదు ఈ దేశంలోనే ఒక చరిత్రగా నిలిచిపోతుంది. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందుకు నడిపించిన కూటమి ప్రభుత్వం, గౌరవనీయులు మాన్యశ్రీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడుకి, నారా లోకేష్ కి,పవన్ కళ్యాణ్ కి,మున్సిపల్ శాఖ మంత్రివర్యులుపొంగూరు నారాయణ కి, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ ఛైర్మెన్ మా మిత్రులు దూండి రాకేష్ కి తెలుగుజాతి తరపున,ఆర్యవైశ్యులతరపున, మరియు డా.పాదర్తి నాగరాజు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.అంతేకాకుండా పొంగూరు నారాయణ చొరవ తీసుకొని, సాధ్యమైనంత తొందరగా,అమరావతి రాజధానిలో సీఆర్డీఏ పరిధిలో 6.8 సెంట్లు భూమిని సేకరించి,అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ దూండి రాకేష్ కి అందజేయటం తెలుగుజాతి తరపున కావలి ఆర్యవైశ్య సోదరులు తరపున పొంగూరు నారాయణ కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.అమరజీవి పొట్టి శ్రీరాములుకి ఇంతటి అరుదైన గౌరవం లభించడంలో పూర్తిగా ముందడుగు వేసి కూటమి ప్రభాత్వాన్ని ఒప్పించిన రాష్ట్ర ఆర్యవైశ్య ఛైర్మన్ దూండి





రాకేష్ కి తెలుగు రాష్ట్ర ప్రజల తరపున మరియు ఆర్యవైశ్యులు తరపున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం అని డా.పాదర్తి నాగరాజు.కావలివారు తెలియజేసారు.




# ఇంటింటికి వెళ్లి చంద్రబాబు మోసాన్ని తెలియజేయాలి.

## - బుర్రా మధుసూదన్ యాదవ్

కందుకూరు,
రీకాలింగ్ చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు లో జరిగిన మండల స్థాయి సమావేశంలో బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ బాబు చేసిన మోసాన్ని ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి తెలియజేయాలని అన్నారు. మోసపోయామని ప్రజల్లో అవగాహన కల్పించి కూటమి ప్రభుత్వాన్ని నిలేసే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# భూసేకరణ నోటిఫికేషన్ రద్దు చేయాలి..

## - ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

## - కరేడు రైతుల పక్షాన అందరూ నిలబడాలి.. ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్.

## - కరేడు భూ సేకరణ వ్యతిరేక పోరాటానికి వైఎస్ఆర్సిపి సంపూర్ణ మద్దతు

ఉలవపాడు,
కరేడు గ్రామ ప్రజల్లో నెలకొన్న కల్లోలాన్ని తొలగించే విధంగా భరోసా ఇస్తూ కందుకూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పర్యటన కొనసాగినది.కరేడులోని బన్నేరుగుంట ఉపాధిహామి కూలీలను కలిసి భూసేకరణకు వ్యతిరేక పోరాటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలియజేస్తున్నది అని ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఉపాధి హామీ కూలీలు మాట్లాడుతూ భూములు తీసుకోవడం వలన ఉపాధి కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేసారు మా పొలం మా చెరువు ఇవ్వమంటూ ఖరాకండిగా చెప్పారని కరేడు బస్టాండ్ సెంటర్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వద్ద నుంచి అవసరాలకు మించి అధికంగా భూములు సేకరిస్తున్నారని ఇది వారి భూదోపిడికి రియల్ ఎస్టేట్ దాహానికి నిదర్శనం అని అన్నారు. రాజధాని అమరావతి ప్రాంతంలో ఇప్పటికే సేకరించిన భూముల్లో నిర్మాణాలు చేయకుండా రైతులను ఇబ్బందులు పాలు చేసి అదనంగా కొన్ని వేల ఎకరాలను సేకరించడానికి ప్రయత్నించటం తెలుగుదేశం పార్టీ నాయకుల దోపిడికి నిలువు అర్థం అని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఇండోసోల్ ప్రాజెక్టుకు చేవూరు ప్రాంతంలో భూములు కేటాయిస్తే కరేడు ప్రజల మధ్య కల్లోలం లేపాలని ఉద్దేశంతో రెండు పంటలు పండే సారవంతమైన భూములను రియల్ ఎస్టేట్ దాహానికి బలి చేస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వస్తుందని కరేడు రైతులు భూములు నిలబెట్టుకోగలిగితే సారవంతమైన భూములను పరిశ్రమలకు ఇవ్వకుండా చేస్తామని హామీ ఇచ్చారు. కందుకూరు ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికే ఇండో సోల్ చేవూరు ప్రాంతంలో రైతులకు డబ్బులు చెల్లించి భూములను సేకరించితే అక్కడనుండి ఇండోసులను కరేడు ప్రాంతంలోకి తరలించటానికి ఎంత ముడుపులు ముట్టాయో చంద్రబాబునాయుడు రైతులకు చెప్పాలని డిమాండ్ చేశారు. కోర్టు ఆధారిత పరిశ్రమలకు భూములే కావాల్సి ఉంటే సస్యశ్యామలమైన ఖరీదు ప్రాంత భూములే అవసరం లేదని గవర్నమెంట్ భూములు మెట్ట భూములు నిరుపయోగ భూములను ఉపయో గించుకోవచ్చు అని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను ప్రలోభ పెట్టి భూములు కాజేయాలని కుట్ర పన్నిందని ఈ కుట్రం రైతులకు అర్థం చేసే విధంగా వైఎస్ఆర్సిపి ప్రజల్లోచైతన్యం తీసుకువచ్చి బలమైన ఐక్య ఉద్యమాన్ని నిర్మిస్తామని ఇందులో అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా రైతుల పక్షాన నిలబడాలని అన్నారు. మేము గ్రామాలు సందర్శిస్తున్న సందర్భంలో రామకృష్ణాపురం సంఘంలో ఒక మహిళ ఎంతోఆవేదనతో మేము ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి ఇక్కడే కొన్నితరాలుగా చస్తూ బతుకుతున్నాం అని పొన్నం రామలక్ష్మమ్మ తెలిపిందని పెళ్లిచూపులకు పోతే



పిల్లోడు పిల్లను మీకు ఇష్టం ఉందా అని అడుగుతారు కనీసం మీరు భూములు ఇల్లు ఇస్తారా లేదా అని మాట మాత్రం కూడా మమ్ములను అడగకుండా ఈ గవర్నమెంటోళ్ళు భూములు నుండి ఇళ్ళ నుండి ఊరు నుండి వెళ్ళగొట్టాలని దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారు ఎట్టి పరిస్థితుల్లో ఒక సెంటు కూడా ఇవ్వమంటే ఇవ్వము వారే భీడు భూముల్లోకి పోయి చావచ్చు.. అక్కడే వారికి అవసరమైన ఫ్యాక్టరీలో కంపెనీలో కట్టుకుని దొర్లమను అంతేగాని మేము భూమి ఇల్లు వాకిలి వదులుకునే పరిస్థితి లేదు. భూమి ఇవ్వకపోతే మమ్మల్ని కాలుస్తానని అంటున్నారు అయ్యా అంటూ బాధను వ్యక్తపరిచారు అని బుర్రా మధుసూదన్ యాదవ్ తెలిపారు,ఇదేమి బ్రిటిష్ పరిపాలన కాదు మనం పారిపోవాల్సిన అవసరం లేదు నిలబడదామని బుర్రా భరోసా ఇచ్చారు.ఈకార్యక్రమంలో కరేడు గ్రామ అధ్యక్షులు శీతారెడ్డి,జడ్పీటీసీ ప్రతినిధి శ్రీనివాసమూర్తి, వైయస్సార్ పార్టీ నాయకులు, రైతులు, మత్స్యకారులు, వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పారశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్, విద్యా సామాగ్రి పంపిణీ





కందుకూరు,
చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం.. అనే నినాదంతో మేక్ ఏ చేంజ్ సొసైటీ కందుకూరు వారి సహకారంతో ఈరోజు కందుకూరు మండలం ప్రశాంతి నగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పలకలు,వాటర్ బాటిల్స్,నోటు పుస్తకములు,బోధనా సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా %వీజూ% 1 అజయ్ బాబు,%వీజూ% 2 సుబ్బారెడ్డి గార్లు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా మేక్ ఏ చేంజ్ సొసైటీ ద్వారా ఎన్నో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారికి అవసరమైన విద్యాసామాగ్రిని వారి సంస్థ ద్వారా అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నారని,ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు పలకలు,వాటర్ బాటిళ్లు,విద్యా సామాగ్రిని అందజేయటం ఎంతో మంచి కార్యక్రమం అని అన్నారు. ఇలాగే మేక్ ఏ చేంజ్ సొసైటీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని వారిని అభినందించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మరియు తదితరులు విద్యార్థులనుదేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేక్ ఏ చేంజ్ సొసైటీ సభ్యులు పి.గౌతమ్ శివతేజ ,రవ్వా శ్రీనివాసులు, ఇన్నమూరి శ్రీనివాసులు, కోట కిషోర్,పాఠశాల స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ ద్వారకా రాణి, కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు తన్నీరు బాలాజీ, తొట్టెంపూడి శ్రీనివాసులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంస్కృతి స్కూల్‌లో - విద్యా మండలి ఎన్నికలు

కందుకూరు,
కందుకూరు పట్టణంలోని శ్రీ సంస్కృతి స్కూల్ లో విద్యామండలి కోసం పాఠశాల ఎన్నికలను నిర్వహించడం జరిగింది.హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, డిప్యూటీ హెడ్ గర్ల్ మరియు ఇతర కీలక పదవులకు జరిగిన మా విద్యార్థి మండలి ఎన్నికలు విజయవంతంగా పూర్తయినట్లు ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. ఈ సంవత్సరం మా ఎన్నికల ప్రక్రియ, సాంప్రదాయ పద్ధతులు మరియు ఉత్సాహభరితమైన విద్యార్థుల బాగస్వామ్యం మొక్క ఉత్తేజకరమైన మిశ్రమంతో గుర్తించబడింది.ఈ విద్యామండలి ఎన్నికలుకు అధ్యాపక సభ్యుల అప్రమత్తమైన పర్యవేక్షణలో ఎన్నికలు నిష్పాక్షింగా జరిగాయి. ప్రతి విద్యార్థికి వారు ఇష్టపడే నాయకులకు ఓటు వేసే అవకాశం లభించిందని ప్రిన్సిపాల్ ఎం. సురేంద్ర తెలిపారు. ఆ మాటలకు ఐక్యత మరియు ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతీకగా హర్ష ధ్వానాలు మరియు చప్పట్లతో ప్రతిధ్వనించింది.

ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ కొంకా చంద్రశేఖర్ మీ ఓటు, మీ గొంతు, మన భవిష్యత్తు అనే నినాదంతో ఈ ఎన్నికలు కేవలం నాయకులను ఎన్నుకోవడమే కాదు - ఇది బాధ్యత, క్రమశిక్షణ మరియు ఐక్యతకు ఒక వేడుకని నిజాయితీ మరియు గర్వంతో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.




ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. సురేంద్ర , వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి ప్రాంతాల్లో, అకడమిక్ కో ఆర్డినేటర్ శకుంతల సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్స్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# నాయుడుపాలెం, చినలాటరిపి గ్రామాల్లో పొలం పిలుస్తోంది

గుడ్లూరు బుధ వారము నాయుడుపాలెం మరియు చినలాటిరీపి ఆర్ ఎస్ కె పరిధిలోని గ్రామలలో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షత న పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. వ్యవసాయ శాఖ మరియు అనుబంధ రంగాలు పొలం పిలుస్తోంది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో సేంద్రీయ వ్యవసాయాన్ని గురించి వివరిస్తూ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అనుకూలమైన జీవాధారిత వ్యవసయంగా వర్ణింపవచ్చు. సేంద్రియ వ్యవసాయం జీవుల వైవిధ్యాన్ని, జీవుల వివిధ దశలను మరియు నేలలో గల సుక్ష్మ జీవుల పనితనాన్ని వృద్ధిపరుస్తుంది. ముఖ్యంగా ప్రాంతీయంగా లభించే వనరులతో వ్యవసాయం చేయుటకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ, హానికర రసాయనిక ఎరువులు, పురుగు మందుల యాంత్రిక పద్ధతులతో వ్యవసాయం చేయుటకు అవకాశం కల్పిస్తుంది.సేంద్రియ వ్యవసాయం అనగా సహజ సిద్ధకర్బనం కలిగియున్న మొక్కల, జంతు, నీటి వ్యర్థాలు మరియు ఇతర జీవపదార్థాలతో పాటు జీవన ఎరువులను ఉపయోగించుకొని నేలలోని పోషకాలను పంటలకు



సమగ్రంగా అందే విధంగా సుస్థిర వ్యవసాయం దిగుబడులను సాధిస్తూ నేల, నీరు, వాతావరణం, కాలుష్యం కాకుండా కాపాడుతూ నేల సజీవంగా ఉండే విధంగా పంటలను పండించడం అని తెలియజేశారు.ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు గ్రామ వ్యవసాయ, సహాయకులు %ూ%. గీత %ూవీజ% నుండి రెప్రజెంటేటివ్ అనీల్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీకి కట్టుబడి ప్రతి హామీ నెరవేరుస్తాం

## ఇచ్చిన హామీకి కట్టుబడి ప్రతి హామీ నెరవేరుస్తాం - సుపరిపాలనలో తొలి ఏడాది కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు

తర్లుపాడు
మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి గారు " సుపరిపాలనలో తొలి అడుగు " కార్యక్రమం లో తర్లుపాడు మండలం లోని సురేపల్లి గ్రామం, తుమ్మల చెరువు గ్రామం, చెన్నారెడ్డి పల్లి గ్రామం, నాగేళ్ళముడుపు గ్రామం, తాడివారిపల్లి గ్రామలలో పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెడలి పాంప్లెట్లు పంచి భూత్ ఇన్చార్జిలతో మై టి డి పి యాప్ లో ఆ కుటుంబాల వివరాలు నమోదు చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని అయినా కూడా గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తొలి ఏడాదిలోని తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ప్రతి విద్యార్థి తల్లులు ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి పదవులు వేల రూపాయలు జమ చేశారని అన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు వితంతువులకు నెలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు, కిడ్నీ కాలేయం తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు 10000 రూపాయలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15వేల రూపాయలు గా మొత్తం గా రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. తమ ఎలక్షన్ల హామీ అయినటువంటి అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని అన్నారు.

యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని, పోలీస్ శాఖలు నియామకాలు జరిపారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని అన్నారు.

ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించబోతున్నారని అన్నారు.

రైతు సంక్షేమం కొరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని అన్నారు.అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని అన్నారు.

ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారని అన్నారు. గత వైసిపి పాలకులు పూర్తికాని వెలుగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని, ఇంకా%అ% 4000 కోట్లు ఖర్చు చేస్తేనే ఆ ప్రాజెక్టు పూర్తి అవుతుందని త్వరలోనే ఆ ప్రాజెక్టును పూర్తి చేస్తామని అన్నారు. త్వరలోనే ప్రత్యేక మార్కాపురం జిల్లా సకారం చేస్తామని అన్నారు. టిడిపి శ్రేణులు వైసీపీ తప్పుడు ప్రచారాన్ని తీపి కొట్టాలని కార్యకర్తలకు సూచించారు.

ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి ఆయా బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇంచార్జి లు, క్లస్టర్ ఇంచార్జీలు మేకల వెంకట్ మాజీ ఎంపీపీ పి


ఏసుదాసుబాషాపతి రెడ్డి గోపినాధ్ మేకల అచి రెడ్డికోటపాటి వెంకట రెడ్డి అరికట్ల వెంకటేశ్వరరెడ్డితదితర పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు

# రాష్ట్ర మహిళా లోకాన్ని జగన్ రెడ్డి కించపరచడం దారుణం

### - తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు

కావలి,
మహిళా లోకాన్ని అసభ్య పదజాలంతో అవమానించిన కోవూరు వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డిపై రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, మహిళా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా వైసీపీ అధినేత జగన్ రెడ్డి వెనకేసుకు రావడం రాష్ట్ర మహిళా లోకాన్ని కించపరచడమేనని, ఇది చాలా దారుణమని టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు తెలిపారు. బుధవారం కావలి టీడీపీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ చెల్లి వరుసయ్యే ఒక మహిళ వ్యక్తిత్వ హననం చేసేలా సభ్య సమాజం తలదించుకునేలా చేసిన వ్యాఖ్యలపై ఈరోజు వరకు ప్రసన్నకుమార్ రెడ్డి క్షమాపణలు చెప్పలేదని, దీనిని జగన్మోహన్ రెడ్డి ఖండించలేదని మండిపడ్డారు. ఒక మహిళా శాసనసభ సభ్యురాలపై ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు కోర్టు సైతం తప్పు పట్టిందని గుర్తు చేశారు.సమాజంలో మహిళలపై నీచంగా వ్యాఖ్యలు చేసిన నేతలపై వైసీపీ పార్టీ ఏనాడూ ఎలాంటి చర్యలు తీసుకోలేదు సరికదా, ప్రశ్నించిన వారిపైనే అక్రమ కేసులు పెట్టించారని, అధికారం కోల్పోయిన ఇంకా మహిళల పట్ల అదే పంథా కొనసాగిస్తున్నారని తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో 50 వేల ఓట్ల మెజారిటీతో వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డిపై గెలిచి వేమిరెడ్డి దంపతులు చక్కటి ప్రజా సంబంధాలతో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరంతరం ప్రజల మధ్య ఉంటున్నారని తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో వైసీపీ జెండా పట్టుకోవడానికి కార్యకర్తలు కూడా కరువయ్యారని, ఇటువంటి పరిస్థితుల్లో జగన్ మెప్పు కోసం మహిళా ఎమ్మెల్యేను కించపరుస్తూ ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు చేశారన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉన్నత న్యాయస్థానాలు సైతం తప్పుపట్టాయి కానీ జగన్ రెడ్డి మాత్రం ఇంతవరకు స్పందించకుండా ప్రసన్నకుమార్ రెడ్డిని వెనకేసుకు రావడం దేనికి సంకేతం? అని ప్రశ్నించారు. వైసీపీ పార్టీ ప్రశాంత వాతావరణానికి ఆటంకం కలిగిస్తూ, అలజడి సృష్టిస్తూ రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేయాలనే కుట్రలో భాగంగానే వైసీపీ నేతలు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. రక్తం పంచుకుని పుట్టిన సొంత చెల్లి గురించే తప్పుడు ప్రచారం చేసిన నీచ చరిత్ర జగన్ రెడ్డిదని విమర్శించారు. జగన్ రెడ్డి మద్దతుతోనే వైసీపీ నేతలు మహిళల పట్ల పేట్రేగిపోతున్నారన్నారు. వెంటనే జగన్



రెడ్డి యావత్ మహిళా లోకానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు. మహిళలను సంకరజాతి అని సజ్జల, వేశ్యలని మరొక నేత నిస్సిగ్గుగా అవమానించినా జగన్ రెడ్డి వారిని సమర్థించడం హేయనీయం అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత జీవితంలోకి తొంగి చూస్తూ, వ్యక్తిగత విమర్శలు చేస్తూ, వ్యక్తిత్వ హననానికి పాల్పడడం అత్యంత హేయమైన చర్య అని, వైసీపీ పార్టీ స్థాపించిన నాటి నుంచి ఇదే నీచ రాజకీయం కొనసాగిస్తోందన్నారు. వెంటనే మహిళా నేతకు, మహిళలకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిరివీధి ప్రసాద్, ఖమర్ బాబు, కావలి పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, మహిళలు, తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబం చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

- **కావలి నియోజకవర్గంలో దారిద్ర్య రేఖకు దిగువన 9000 కుటుంబాలు**
- **కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి వెల్లడి**
- **స్వర్ణాంధ్ర 2047 పై సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



కావలి,
ప్రతి కుటుంబాన్ని బంగారు కుటుంబం చేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ లక్ష్యం దిశగా అడుగులు వేయిస్తున్నారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. బుధవారం కావలి ఆర్డీవో కార్యాలయంలో స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమం పై ఆర్డీవో, ఇతర అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో దారిద్ర రేఖకు దిగువన దాదాపు 9000 కుటుంబాలు ఉన్నాయని గుర్తించడం జరిగిందని తెలిపారు. ఆ కుటుంబాలను ఆదుకునేందుకే పీ ఫోర్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కావలిని ఏ విధంగా అభివృద్ధి చేయాలి, 2047వ సంవత్సరానికి కావలి ఏ విధంగా ఉండాలనే విధానాలపై డాక్యుమెంట్ తయారు చేసుకోవడం, ఆ విధంగా ప్రణాళికలు రూపొందించు కోవడం కోసం ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు పి4 పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రభుత్వం, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దేశంలో మొట్టమొదటి పి ఫోర్ కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. కావలి నియోజకవర్గంలో దాదాపు 9000 కుటుంబాలు దారిద్ర దిగువరేఖన ఉన్నందువల్ల, మరీ చాలా పేదరికాన్ని అనుభవిస్తున్నందువల్ల వాళ్ళందరినీ కూడా ధనవంతులు చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించిన వారు ఈ కుటుంబాలను దత్తత తీసుకోవడం జరుగుతుందని, వారికి అవసరమైన అన్ని సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పేద కుటుంబాన్ని బంగారు కుటుంబం గా మారుస్తామని తెలిపారు. ఎవరికైతే ఆర్థిక స్తోమత ఉందో వారు ఒక కుటుంబాన్ని దత్తత తీసుకుని, ఆ కుటుంబానికి అండగా ఉండగలిగితే నిజంగా మన జీవితానికి ధన్యత ఉంటుందన్నారు. దేవుడి గుడికి దానం చేయడం కంటే మానవుడి జీవితాన్ని బాగుపరచగలిగితే అదే దేవుడు హర్షించే నిజమైన విషయమని, కాబట్టి ప్రజలందరూ కూడా మానవ సేవకు అంకితం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సన్నీ వంశీ కృష్ణ, ఎంపిడిఓ శ్రీదేవి, నియోజకవర్గంలోని తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, హెూసింగ్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడివోలు, ఉద్యానవన శాఖ అధికారులు, పశు సంవర్ధక శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శిలు, మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు
# ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు

కందుకూరు, : అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు చేయుట కొరకు అందులో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయుట కొరకు, అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కు శాఖమూరు పార్కులో 6.8 ఎకరాలు స్థలాన్ని కేటాయించినందుకు కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, మంత్రి నారా లోకేష్ కు ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం అమరావతిలో స్థలం కేటాయించి ఆపత్రాన్ని మంగళవారం పురపాలక శాఖ మంత్రి నారాయణ ఆర్యవైశ్య కార్పొరేషన్ డుండి రాకేష్ కు అందజేశారు. ఈ స్థలం కేటాయింపులు ముఖ్యపాత్ర వహించిన డుండి రాకేష్ కు ఆర్యవైశ్యుల తరఫున ధన్యవాదాలు. నిస్వార్థంగా తెలుగువారి కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రాణ త్యాగం చేసిన అమరజీవి స్మృతి వనం భవిష్యత్తులో ఒక పెద్ద పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని కేశవరావు ఆకాంక్షించారు.





# క్రీడాభివృద్ధికి కృషి
# జిల్లా కలెక్టర్ హామీ

కావలి,
నెల్లూరు జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వ కలిసిన నెల్లూరు జిల్లా క్రీడలశాఖ అధికారి యతిరాజు,నెల్లూరుజిల్లా పారా క్రీడలకమిటీ అధ్యక్షులు టీసీ. మాల్యాద్రి నాయుడు,శాప్ కోచ్, ఇంటర్నేషనల్ పారా క్రీడాకారిణి భవాని ,క్రీడాకారులు కలిసి శాలువాతో ఘనంగా కలెక్టర్ ని సన్మానించడం జరిగింది. అంతర్జాతీయ క్రీడాకారిని భవాని శాలువాతో ఘనంగా కలెక్టర్ సత్కరించారు.దివ్యాంగుల పారా క్రీడల సమస్యలు కలెక్టర్ కి వివరించడం జరిగింది. కలెక్టర్ స్పందిస్తూ దివ్యాంగుల పారా క్రీడాకారులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పారా క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన అన్నారు. తదుపరి నెల్లూరు జిల్లా పారా క్రీడల కమిటీ జిల్లా కలెక్టర్ ని సన్మానించడం జరిగింది. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు ఉద్యోగాల్లో అవకాశం కల్పిస్తామని, ప్రభుత్వం సైతం మనీ ఇన్సెంటివ్ ఇస్తుందని, అన్ని విధాల జిల్లా అధికారులు సహకరిస్తారని ఆయన అన్నారు.

## "తటవర్తి" అద్వర్యం లో ఆర్యవైశ్య ముద్దుబిడ్డలు విద్యారంగంలో చూపించిన ప్రతిభకి చిరుసత్కారం



కావలి,
గురువారం రోజున వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారు ఆలయ ప్రాంగణంలో ఉదయం 11 గంటలకు ఆర్యవైశ్య విద్యార్థులు కి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ ఆధ్వర్యంలో జరుగును.చిన్న వయసు లో సిఏ లో ఉత్తీర్ణలైన ముక్కాల నందగోపాల్ కుమారుడు "మోహిత్ ",అమర మల్లికార్జున్ రావు గారి కుమార్తె "అమర యశస్విని" లకు,మరియు %××ు జష్ట్రవఅఘుఅ ా+ జశీఎజూశ్రీవ్వవ% చేసిన సోమిశెట్టి కిషోర్ కుమారుడు "సాయిసాకేత్" కు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తిరమేష్ ఆధ్వర్యంలో కావలి వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు ఆలయ ప్రాంగణంలో చిరు సత్కారం జరుగును.తదుపరి ఆరోజు మన కావలి మండల ఆర్యవైశ్య సంఘం ట్రెజరర్ కంచర్ల కళ్యాణ చక్రవర్తి జన్మదినం సందర్భంగా అధ్యక్షులు తటవర్తి రమేష్ ఆధ్వర్యంలో జన్మ దిన వేడుకలు జరుగును.కావున ఆర్యవైశ్య సభ్యులందరూ,మితులు పై ప్రోగ్రాంలో పాల్గొని కార్యక్రమంలో విజయవంతం చేయవలసినదిగా కోరుతున్నాము అని తెలిపారు.

## కృషి వికాస్ యోజన 2025 ఖరీఫ్ సీజన్ నందు సాగు చేసే పంటలలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు పై శిక్షణ కార్యక్రమం.

హనుమంతునిపాడు మండలం సీతారాంపురం రైతు సేవా కేంద్రం పరిధిలోని కిష్టంపల్లి గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు నుండి ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2025 క్రింద ఖరీఫ్ సీజన్ నందు సాగు చేసే పంటలలో చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాదికారి వి. రవి కుమార్ వ్యవసాయ శాఖ నందు అమలులో ఉన్న పథకాలు, విత్తన సరఫరా మొదలైన అంశాల గురించి వివరించారు.జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయధికారి వి. వి. శేషమ్మ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం, వరి, కంది, మినుము, అలసంద పంటలలో విత్తనం వేసే దగ్గర నుండి పంట కొత్త వరకు చేపట్టవలసిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి, జీవన ఎరువుల ప్రాముఖ్యత గురించివివరించారు.ఉద్యానాధికారి విష్ణుప్రియ ఉద్యాన శాఖ లోని పథకాలు, నిమ్మ, కూరగాయ పంటలలో చీడ పీడల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులకు వరి, కంది, మినుము మరియు సజ్జ పంటలలో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల కరపత్రికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎ. ఇ. ఒ గోపిక్రిష్ణ, వి. ఎ. ఎ. భరత్ మరియు రైతులు పాల్గొన్నారు



# ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేష్ 67వ రోజు ప్రజాదర్బార్

**-మంత్రి లోకేష్ ను స్వయంగా కలిసి సమస్యలు విన్నవించిన ప్రజలు -ప్రతి విజ్ఞప్తిని పరిశీలించి పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి భరోసా**

(ఉండవల్లి

ఉండవల్లి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో ఉదయం 67వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ ను తమ కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసిన మంత్రి.. వివిధ సమస్యలపై వారి నుంచి అర్జీలు స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు

వ్యాపారంలో వాటా అంటూ ద్వారంపూడి అనుచరుడు మోసం చేశాడు

వ్యాపారంలో వాటా ఇస్తానంటూ కాకినాడకు చెందిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అనుచరుడు కె.రాజభాస్కర రెడ్డి రూ.1.77 కోట్ల మేర మోసం చేశాడని, విచారించి తగిన న్యాయం చేయాలని బాపట్లకు చెందిన దొప్పలపూడి విష్ణు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. వైసీపీ హయాంలో తనపై అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు చంపుతామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్త చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థలో గత 19 ఏళ్లుగా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న 2,400 మందికి హెచ్ఆర్ పాలసీ లేదా మినిమమ్ టైమ్ స్కేలు ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పోరేషన్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కార్పోరేషన్ లో సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టుల నియామకానికి సంబంధించి ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

గత వైసీపీ ప్రభుత్వంలో తొలగించిన వితంతు పెన్షన్ ను పునరుద్ధరించాలని మంగళగిరి నియోజకవర్గం గుండిమెడ గ్రామానికి చెందిన పులపా మంగమ్మ మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లిలో ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ కారిడార్ కోసం 2016లో ప్రభుత్వం భూములు సేకరించిందని, అయితే కొంతమంది రైతులకు ఇప్పటికీ నష్టపరిహారం అందలేదని గ్రామానికి చెందిన డి.వెంకట్రావు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అక్రమాల కారణంగా పరిహారం అందక తాము తీవ్రంగా నష్టపోయామని, విచారించి తమకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. తమ నాలుగేళ్ల కుమారుడి గుండె శస్త్రచికిత్సకు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య సాయం అందించాలని కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం పెదపులిపాక గ్రామానికి చెందిన తిరుమాని విమల్ రాజు మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. రోజు కూలీగా జీవనం సాగించే తమ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనని, ప్రభుత్వం తరపున సాయం అందించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.తిరుపతి నుంచి తిరుమలకు పూలు తీసుకుని వెళ్లేందుకు టోల్ గోట్ పర్మిషన్ ఇవ్వాలని శ్రీ బాలాజీ ఫ్లవర్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. గత 30 ఏళ్లుగా పూల వ్యాపారం చేస్తున్నామని, 2023 ఏడాది నుంచి తమకు అనుమతులు నిలిపివేశారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు




తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో మజ్జిగూడెం ఎత్తిపోతల నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు తగిన నిధులు మంజూరు చేయాలని హిరమండలానికి చెందిన గోళ్ల సింహాచలం మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. 2018లో ఎత్తిపోతల నిర్మాణం పనులు ప్రారంభించగా.. వైసీపీ హయాంలో బిల్లులు చెల్లించకపోవడంతో నిలిచిపోయాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

డీఆర్డీయే, వెలుగు, చంద్రన్న బీమా కాల్ సెంటర్ సిబ్బందికి గత రెండు నెలలుగా జీవీడబ్ల్యూవీ, వీఎస్ డబ్ల్యూఎస్ విభాగం జీతాలు నిలిపివేసిందని, తమకు పెండింగ్ జీతం చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ సోషల్ సెక్యూరిటీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

# బట్టు తిరిగి వస్తున్నారు జగన్

వైసీపీ హయాంలో జగన్ ప్రభుత్వానికి చుక్కలు చూపించి%"% చట్టాన్ని పరిచయం చేసి.. మొట్టికాయలు వేసిన న్యాయమూర్తి.. జస్టిస్ బట్టు దేవానంద్. 2020 జనవరి 13 నుంచి ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా పని చేసిన ఆయన 2023 ఏప్రిల్ 10న మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. వాస్తవానికి బట్టును బదిలీ చేయించింది కూడా.. జగనే అనే ప్రచారం ఉంది. అప్పట్లో బట్టు బదిలీని వ్యతిరేకిస్తూ.. న్యాయవాదులు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించారు. అయితే.. ఇప్పుడు ఆయన తిరిగి ఏపీకి వస్తున్నారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా తిరిగి బట్టును నియమిస్తూ.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో మద్రాస్ హైకోర్టులో జస్టిస్ బట్టు రిలీవ్ కావడంతోనే ఏపీలో బాధ్యతలు తీసుకుంటారు. ఈ పరిణామం.. వైసీపీ నాయకులకు మింగుడుపడడం లేదు. ఎందుకంటే.. చట్టం, న్యాయం ప్రకారం.. ముక్కుసూటిగా వ్యవహరించే న్యాయమూర్తుల్లో జస్టిస్ బట్టు ముందుంటారని న్యాయ వర్గాలు చెబుతాయి. ఆయన పనితీరు, ఇచ్చిన తీర్పులు కూడా అలానే ఉన్నాయి.

ఈ నేపథ్యంలో వైసీపీ చేస్తున్న దూకుడు ప్రవర్తనకు, యాగీకి.. ఇక పై చెక్ పడనుందని న్యాయనిపుణులు చెబుతున్నారు. అయితే%"% కేసులు ఆయన సమక్షానికి వెళ్లేనే చట్టం ప్రకారం ఏదైనా చేయగలరని అంటున్నారు. ఈ సందర్భంగా గతంలో జస్టిస్ బట్టు ఇచ్చిన తీర్పులు, వైసీపీ ప్రభుత్వం పై చేసిన వ్యాఖ్యలను వారు గుర్తు చేసుకుంటున్నారు. పక్కా నిఖార్సుగా వ్యవహరించే న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్ పేరు తెచ్చుకోవడం గమనార్హం.

గతంలో ఇచ్చిన తీర్పులు, చేసిన వ్యాఖ్యల్లో కొన్ని.. సచివాలయాలకు వైసీపీ జెండా రంగులు వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. చట్ట ప్రకారం.. ప్రభు త్వ నిధులను దుర్వినియోగం చేసేందుకు సహకరించిన అధికారులపై ఫైన్లు వేశారు.

డాక్టర్ సుధాకర్‌ను నడిరోడ్డు పై రెక్కలు విరిచి కట్టి



పోలీసులు అరెస్టు చేయడాన్ని తప్పుబట్టారు. ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తున్నట్టు తెలిపారు. పోలీసులకు వారెంట్లు జారీ చేశారు.

అమరావతి రాజధాని రైతులు తీవ్ర కష్టాలు పడుతున్నారని ప్రైవేటుగా ఆయన సంభాషించారు. మూడు రాజధానుల బిల్లు అమలును తొలుత నిలిపివేశారు.

ఎక్కడ ఏ వేదిక దొరికినా.. వైసీపీ సర్కారు లోపాలను పరోక్షంగా ఎత్తి చూపించేవారు.

"మా అమ్మాయి ఢిల్లీలో చదువుతోంది. మీ రాజధాని ఏది? అని అక్కడివారు అడిగితే చెప్పుకోలేక పోయింది. ఇదీ.. దుస్థితి" అని ఢిల్లీలోని ఓ కార్యక్రమంలోనే ఆయన వ్యాఖ్యానించారు

# బాబు ష్యురిటీ మోసం గ్యారెంటీ, రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలి.? మాజీ ఎమ్మెల్యే శంబంగి

(విజయనగర జిల్లా సింహాచలం)బొబ్బిలి నియోజకవర్గం – రామభద్రపురం మండలం.

చంద్రబాబు హామీలకు ష్యురిటీ లేదని,మోసాలే గ్యారెంటీ అని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. బుధవారం రామభద్రపురం మండల పార్టీ కార్యాలయంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మోసపూరిత హామీలను గ్రామస్థాయిలో గల ప్రజలకు చేరే విధంగా ఉండాలని ఎంపీపీలు, జడ్పీటీసీలు మండల పార్టీ అధ్యక్షులు వైఎస్ఆర్ సిపి కమిటీలు, అనుబంధ విభాగాలు,సర్పంచ్ లు,ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలుకు ఈ కార్యక్రమంపై స్పష్టమైన దిశ నిర్దేశం చేశారు.అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు నయవంచన చేస్తున్నారని మండిపడ్డారు. ఓట్లు వేయించుకుని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేశారన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వడం లేదని, 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వడం లేదని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, ఉద్యోగాలు కల్పించకుండా, నిరుద్యోగ భృతి చెల్లింకుండా యువతను దగా చేశారన్నారు.బాబు షూరిటీ మోసం గ్యారంటీ



కార్యక్రమాన్ని వైసీపీ శ్రేణులు అంతా కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# విజయనగరంలో పూసపాటి అశోక్ గజపతిరాజుని కలిసిన ఎమ్మెల్యే బేబీనాయన, కోండ్రు మురళి

(విజయనగరం

మాజీ కేంద్ర మంత్రి మరియు టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు ని గోవా రాష్ట్ర గవర్నర్ గా నియమించినందున వారిని బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)మరియు రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళి.





## తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ పాడే మోసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి



(గోపాలపురం

లగోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పారిశ్రామికవేత్త కరుటూరి ధనుంజయ్ తండ్రి కరుటూరి సూర్యా రావు స్వర్గస్తులు అయ్యారు.(తెలుగుదేశం పార్టీ నాయకులు మరియుదుద్దుకూరు మాజీ సర్పంచ్ గా పనిచేశారు.)కరుటూరి సూర్యారావు అంత్యక్రియల్లో పాల్గొని, పాడే మోసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు

## రాష్ట్ర వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

**- ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధే కూటమి ప్రభుత్వం ధ్యేయం.**

**- పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు**

**-ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు**



(అనంతపురం

కూటమి ప్రభుత్వం రాష్ట్ర వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని, ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన అనంతపురం జిల్లా తాడిపర్తిలో కూటమి ప్రభుత్వం చేపట్టిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నేతృత్వంలో వైద్య సేవలను పేద ప్రజలకు మరింత సులభతరం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకరిస్తున్నామన్నారు. కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా మెరుగైన వైద్య సేవలను అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలతో ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఏపీ ఎంఎస్ఐడిసి కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అధునాతన సాంకేతికతను ఉపయోగిస్తూ ప్రతి పేద కుటుంబానికి సమర్థవంతమైన వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం తగిన మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు.

## మంత్రాలయంలో బాల్య వివాహం.. నలుగురిపై కేసు నమోదు

**-కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివాంజల్ తెలిపారు**

(మంత్రాలయం

మంత్రాలయం ఎస్సై శివాంజల్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఆశాపూర్ కు చెందిన 15 ఏళ్ల బాలికకు మంత్రాలయంలో 2024 ఆగస్టు 28న బాల్య వివాహం జరిగింది. ఈ విషయం రాయచూర్ మహిళా పోలీస్ స్టేషన్ లో 2025 జూన్ 12న ఫిర్యాదు నమోదైంది. ఈ కేసు కర్నూలు ఎస్పీకి బదిలీ చేయగా, వివాహంలో పాల్గొన్న పెళ్లికూతురు, పెళ్లి కొడుకు, తల్లిదండ్రులు నలుగురిపై కేసు నమోదు చేశారు.

## ఎఫ్ ఆర్టీఐ నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా నారాయణ

(అమరావతి,

ఫోరమ్ ఫర్ ఆర్టీఐ నెల్లూరు జిల్లా అధ్యక్షులు గా కడివేటి నారాయణరావు ను నియమిస్తున్నట్లు జాతీయ ఉపాధ్యక్షులు మట్ట ప్రసాద్ ప్రకటించారు. జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్, జాతీయ సహాయ కార్యదర్శి అజయ్ ప్రసన్న సూచనల మేరకు బుధవారం మట్ట ప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్ ఎం పి డాక్టరు గా వైద్య సేవలు అందిస్తూ జిల్లాలో పేరు ప్రఖ్యాతలు పొందుతున్న నారాయణరావు గత ఏడాది కాలం గా ఎఫ్ ఆర్టీఐ లో సభ్యులుగా స్వచ్ఛందంగా పనిచేసిన అనుభవం ఉందని, ప్రజా సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయటం, విలువలకు కట్టుబడి ఉండటం అంశాలను పరిగణనలోకి తీసుకున్నా మని తెలిపారు.



ఎఫ్ ఆర్టీఐ ఆశయాల మేరకు కృషి చేస్తూ , అభివృద్ధికి పాటుపడాలని నారాయణ ను ఆదేశించారు. జిల్లా కమిటీ, మండల ,నియోజక వర్గం కమిటీలు ఏర్పాటు చేయాలని మట్ట ప్రసాద్ సూచించారు.